# మనం ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి వారసులం





**అనంతపురం మనం న్యూస్ :** మనం ఆదికవి మహర్షి వాల్మీకి వారసులం, విద్యతోనే వాల్మీకులకు సమాజంలో సముచిత గుర్తింపు లభిస్తుందని, ఉన్నత విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ రంగాల్లో రాణించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చని

మిగతా 8లో


# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం - 24 - మే - 2026 : పేజీలు 12


# బీ.నా.రెడ్డిపై ఐటీ కన్ను !?




బీ.నా.రెడ్డికి బినామీనా !?



లాడ్జిలో రూ. 15 వేల జీతానికి పని చేసే మేనేజర్ పేరు మీద 1.60 కోట్ల విలువైన విల్లా.. అది మన ద్వారక విల్లాస్‌లో..




- పని చేసే కార్మికుల పేర్ల మీద రూ.కోట్ల ఆస్తులు
- భారీ ఆస్తులకు ముసుగేసి.. ఆదాయపు పన్నుశాఖకు పంగనామాలు
- రాజీవ్ కాలనీ ప్రధాన వంకలో అనధికారిక నిర్మాణాలు, ఆ మరకలు 'భూ'యాజమానికి అంటిస్తూ..
- నెలసరి ఆదాయం రూ.40 లక్షలపైనే, రూ.50 కోట్లకు పైగానే వడ్డీలకు తిప్పుతూ..
- వందల కోట్ల ఆస్తులపై ఐటీ నిశిత పరిశీలన చేస్తే.. కటకటాలే
- ఆ అనధికారిక భవనాల నిర్మాణాలు, పన్ను చెల్లింపులో నగరపాలక ఆదాయానికి గండి
- అంతటా మోసమే ఒక్కొక్కటి వెలుగులోకి ఇలా..

***అనంతపురం, మే 23 మనంన్యూస్ :***

ఇతను ప్రముఖ వ్యాపారవేత్త కాదు. పూర్వకాలపు ఆస్తులు కలిసి రాలేదు. మొదట్లో కష్టపడిన మాట వాస్తవమే. ఏ వక్రబుద్ధి తెలివితేటలు ప్రదర్శించాడో గానీ, పాతూరు మట్కా నేతలాంటి వారినే వెనక్కుండి నయవంచన చేశాడన్న ఆరోపణలు మూట కట్టుకున్నాడు. ఎవరిని ముంచాలి.. సునాయాసంగా ఆస్తులు ఎలా సంపాదించాలో.. ఇతనికి తెలిసినట్లుగా మరెవరికి తెలియదట. జిల్లావ్యాప్తంగా పలుచోట్ల విలువైన భూములు అగ్రిమెంట్ చేసుకోవడం, ఆ భూములపైన ఎవరో ఒకరితో కోర్టులో తిరకాసుల వ్యాజ్యం వేయడం, భూ యాజమానిని ఇబ్బంది గురి చేసి కారుచౌకగా తన పరం చేసుకోవడం ఇతనికి వెన్నతో పెట్టిన విద్యగా పలువురు అభివర్ణిస్తున్నారు. ఎలా సంపాదించాడో ఏమేమి చేశాడో కానీ ఎవరు ఊహించినంత రూ.కోట్ల ఆస్తులు కూడబెట్టేశాడట. సరే ఎలాగో అలాగా సంపాదించాడనుకుంటే, ఆ సంపాదన, ఆస్తులకు తగ్గట్టుగానైనా ప్రభుత్వానికి ఐటీఆర్ ఫైల్ చేయాల్సి ఉంది. అయితే సరైన ఆదాయ పన్ను కట్టకుండా, ఉన్న ఆస్తులను దాచుతూ.. లేని ఖర్చులను చూపుతూ.. ప్రభుత్వ ఆదాయ పన్నుకు భారీగానే కోత పెడుతున్నాడని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. నెలసరి ఆదాయం రూ. 40 లక్షల పైనే ? వడ్డీల పేరుతో రూ. 50 కోట్లు తిప్పుతూ పైపై

-మిగతా 2లో

# ముళ్ల పొదల్లో పడేసిన పసిబిడ్డ నేడు మా చేతుల్లో 'జైత్ర'గా నవ్వడం పట్ల హర్షం

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాసమూర్తి



**మడకశిర,మే 23,మనంన్యూస్:** అప్పుడు ముళ్ల పొదలో పడేసిన ఓ పసిబిడ్డ ఇప్పుడు మా చేతుల్లో "జైత్ర" నవ్వడం హర్షించ దగ్గ విషయమని రాష్ట్ర బాలల హక్కులు పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ డి.శ్రీనివాస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ మనసును కలిచివేసే ఒక నిజమన్నారు. ఈపాపాపను ఎవరో క్రూరంగాముళ్ల పొదల్లో వదిలేశా రని, కన్నీళ్లు కూడా రాని

మిగతా 4లో




# అమ్మా.. మీరే మా నమ్మకం



- విచారణ అటకెక్కించేందుకు పావులు కదుపుతున్న నాయర్ అండ్ గ్యాంగ్
- నిందితులకు ఫైనాన్షియల్ బ్యాక్ బోన్‌గా మెడికల్ రంగడు
- పాలకుల మద్దతు కోసం పలువురి వద్ద నాయర్ పైరవీలు
- రంగా ప్రదీప్ ఖాతా నుండి భారీగా డబ్బులు డ్రా
- ఇప్పటికే పోలీసుల అదుపులో పలు దాడుల్లో పాల్గొన్న పార్చునర్
- 'మనం' జర్నలిస్ట్ లక్ష్మీనారాయణ సతీమణి ఆరోగ్య పరిస్థితి విషమం
- పిల్లవాన్ని ఈడ్చేసి ఆ ఘటనలో ఆమెపై దాడి చేసిన దుండగులు
- పక్కా ఆడియో, వీడియో ఆధారాలున్నా.. అరెస్ట్‌లో జాప్యం
- కాలరెగేసుకొని తిరుగుతున్న ఇందిరా నగర్ గంజాయి, తంబాకు బ్యాచ్
- అరెస్టు చేస్తే హనీగ్యాంగ్ రీ ఓపెన్ తప్పదా.. అన్నట్లుగా జిల్లా పోలీసుల ఆందోళన
- నేటి నుండి రిలే దీక్షల్లోకి దళిత జేఏసీ నాయకులు

2లో..

**అనంతపురం, మే 23 మనంన్యూస్ :** ఆమె ఒక డైనమిక్ ఆఫీసర్. 'మనం' కాదు.. ఎవరైనా చెప్పాల్సిందే. నీతి నిజాయితీకి కేరాఫ్ ఆ ఐపీఎస్ ఆఫీసర్. తప్పు చేసినవారు ఎంతటి వారైనా శిక్ష పడాల్సిందే దట్ ఇజ్ డీఐజీ షీమోషి. అమ్మా.. మాకు అన్యాయం జరిగిందని ఎవరైనా సరే వేడుకోవడమే ఆలస్యం.. తక్షణ విచారణకు ఆదేశించి శిక్ష పడే వరకు వదలదు. అంతటి ఉత్తమ లక్షణాలున్న షీమోషి

# బీనారెడ్డిపై ఐటీ కన్ను !?



*(మొదటి పేజీ తరువాయి)*

ఆదాయం ? రైస్ మిల్లులు, కాంప్లెక్సులు, వడ్డీ వ్యాపారం, లాడ్జిలు, రెసిడెన్షియల్ అపార్ట్మెంట్లు చాలానే ఏ లెక్కన తీసుకున్నా.. ఇతని వద్ద ఉన్న ఆస్తులకు ఇతను, ఇతని కుటుంబ సభ్యుల ఆదాయం కోట్లలోనే ఉంది. ఆ లెక్కన 'మనం'కు అందిన సమాచారం మేరకు రూ.40 -50లక్షల పైనే ఆదాయపు పన్ను శాఖకు పన్ను చెల్లించాల్సి ఉందని తెలిసింది. ఆ లెక్కనా ఏ లెక్కన తీసుకున్న ఏడాదికి రూ.24 లక్షల ఆదాయం దాటితే చాలు, ఆ ఆదాయంపై ఆస్తులపై 30 శాతం ఆదాయపు పన్ను కట్టాల్సి ఉంది. అయితే ఇతని వద్ద ఉన్న రూ.వందల కోట్ల ఆస్తులకు గాను ఏవిధంగా తీసుకున్నా.. ఏడాదికి కనీసం రూ.40 లక్షలకు పైగా ఆదాయ పన్ను కట్టాల్సి ఉండగా.. దొంగ లెక్కలు చూపుతూ కేవలం ఒకట్రెండు లక్షలలోపే పన్ను చెల్లిస్తున్నట్లుగా సమాచారం. ఇది అతి పెద్ద నేరం.. చేయకూడని పని.**వని చేసే కార్మికుల పేర్లమీద రూ.కోట్ల ఆస్తులా ?** ఈ బీనారెడ్డికి సంబంధించి అతని వద్ద పనిచేస్తున్న కొందరు వ్యక్తులపైన రూ.కోట్ల విలువైన ఆస్తులు వెలుగులోకి వస్తున్నాయి. అందులో ఇది ఒకటి అని తెలిసింది. ఇదే విషయంపైనే 'మనం' దినపత్రిక మే 22న బీనా..రెడ్డికి విజయ్ బినామీనా అంటూ.. ఒక కథనాన్ని ప్రచురించాం. ఆ కథనానికి మరింత ఊతమిచ్చేలా మరి కొన్ని ఆధారాలిలా వెలుగులోకి వచ్చాయి. రూ.15 వేల జీతగానికి విజయ ఇన్ని ఆస్తులా ? బాగా అక్రమంగా సంపా దించిన వారు, వారి కింద పని చేసే వారినే ఆ అక్రమాస్తులకు బినామీలుగా పెట్టుకుంటారన్నది మరోసారి నిరూపితం అవుతోంది. బస్టాండ్ సమీపంలోని నవయుగ లాడ్జిలో మేనేజర్గా పనిచేస్తున్న విజయ్కి, అతని యాజమాని బీనా..రెడ్డి ఇస్తున్న జీతం అక్షరాల రూ.15వేలు అని తెలిసింది. అయితే 15వేలు జీతం తీసుకుంటున్న ఆ విజయ్కి ద్వారకా విల్లాస్లో రూ.1.60 కోట్లు విలువైన విల్లా, గార్లదిన్నెలో 8 ఎకరాల భూమి, గుత్తి రోడ్డులో మూడంతస్తుల బిల్డింగ్, బాలాజీ విలాస్లో మరో విల్లా, తిరగడానికి విలాసవంతపు నాలుగు చక్రాల వాహనాలు, ఏడాదిలో 16సార్లు తిరుమలలో వీవీఐపి దర్శనాలు, భారీగా పూజలు, కళ్యాణాలు ఇలా చెప్పుకుంటూ పోతే.. చాలానే రూ.కోట్లల్లో ఆస్తులు ఎలా వచ్చాయన్నది ఆదాయ పన్ను శాఖ అధికారులు నిశిత పరిశీలన చేస్తే ప్రభుత్వ ఖజానాకు భారీగా కనక వర్షం వచ్చి పడే అవకాశం ఉందని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే ఈ గురుతర బాధ్యత అటు దర్యాప్తు నిఘా సంస్థలతోపాటు ఆదాయపు పన్ను శాఖలపై ఉంది. కేంద్ర, రాష్ట్ర, జిల్లా ఐటీ అధికారులు ఏమేరకు విచారణ జరిపి ప్రభుత్వానికి ఆదాయం సమకూరుస్తారో వేచి చూడాల్సి ఉంది. ఇదేకాక మరో విషయం ఏమిటంటే బీనా..రెడ్డి వద్ద పని చేసే ప్రైవేట్ ఉద్యోగులకు జీతభత్యాల కింద రూ.50వేల-1లక్ష మధ్యలో బ్యాంకు, ఫోన్ పే చెల్లించినట్లుగా చూపి వారి నుండి ఆ మొత్తం డ్రా చేసుకొని వారికి ఇచ్చేది మాత్రం గోరంత అని తెలిసింది. తద్వారా ఆదాయపన్ను శాఖకు పని చేసే ఉద్యోగులకు జీతం ఎక్కువగా ఇస్తున్నట్లుగా బ్యాంకు లావాదేవీలలో చూపి పన్నుకు పంగనామం పెడుతున్నాడని విశ్వసనీయ సమాచారం. ఇలాంటి విజయ్ లాంటి వారు ఇతని వద్ద ఎంతమంది ఉన్నారు, వారి వారి పరిస్థితి, వారి వద్ద ఉన్న ఆస్తులు ఏంటి అనేది కూడా బీనారెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యుల ఆస్తులు ఎంత, వారు ఆదాయపు పన్ను శాఖకు కడుతున్నది ఎంత ? అనే లెక్కలు ప్రభుత్వమే నిగ్గు తేల్చాల్సి ఉందని పలువురి అభిప్రాయం. వీటన్నింటిని కూడా 'మనం' మరికొన్ని కథనాల్లో పాఠకులకు వివరించే ప్రయత్నం చేస్తాం. **జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న బీజేపీ జిల్లా కార్యాలయం వెనకవైపు ప్రధాన వంకలో నిర్మాణం చేపట్టింది ఎవరు ?**

అనంత నగరం నుండి సోములదొడ్డి ఇస్కాన్ వైపుకు పోయే ప్రధాన రహదారి రాజీవ్ కాలనీ పంచాయతీలో పోయే ప్రధాన వంకలో (జిల్లా బిజెపి కార్యాలయం వెనుకవైపు) కాంపౌండ్ తరహాలో ఇరిగేషన్ అనుమతి లేకుండా కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టింది ఎవరన్నది అక్కడివారిని ఎవరిని అడిగినా.. ఇట్టే చెప్పేస్తారు. అంతెందుకు ఆ భూమి యాజమానిని అడిగినా కూడా చెప్పేస్తాడట. అది ఏంటంటే తనకు సంబంధం లేదని, తాను కొంత భూమిని బీనా రెడ్డికి అగ్రిమెంట్ చేసి ఇచ్చానని, ఆయనకు అగ్రిమెంట్ చేసి ఇచ్చిన భూమి కంటే అదనంగా వంకను ఆక్రమించి ఆ నిర్మాణం చేపట్టుకున్నాడన్నది ఇరిగేషన్ అధికారులు పరిశీలనచేస్తే సుస్పష్టంగా తెలుస్తుంది. వారి అనుమతి లేకుండా వంకను పూడ్చడం, నిర్మాణం చేపట్టడం అతిపెద్ద తప్పిదం. అందుకుగాను ఇతనికి జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంది ఎవరైనా ఫిర్యాదు చేస్తే.




అయితే ఈ అతి పెద్ద తప్పిదాన్ని కూడా బీనా రెడ్డి తన మీదకు రాకుండా తన అస్మదీయ అజ్ఞాత వ్యక్తుల చేత కోర్టులో కొర్రెలు వేసి భూ యజమానితో కారుచౌకగా భూమిని కాజేసే ప్రయత్నాలు చేస్తున్నాడని తెలిసింది. అందుకు సంబంధించిన ఆ భూమి అగ్రిమెంట్ కాపీలను ఎవరైనా పరిశీలిస్తే ఇట్టే తెలిసిపోతుంది. ఆయన అగ్రిమెంట్ చేసుకున్న భూమి.. ఆక్రమించింది ఎంత అన్నది సుస్పష్టంగా అని సమాచారం.

**పన్ను చెల్లింపులో నగరపాలక ఆదాయానికి గండి :** ఒక అనంతపురం నగర కేంద్రంలోనే ఈ బీనారెడ్డి, అతని కుటుంబీకులకు సంబంధించిన భవంతులు ఉన్నాయి. అందులో ఒక మూడు భవంతుల విషయానికొస్తే బస్టాండ్ సమీపంలోని నవ.. లాడ్జ్, అశోక్ నగర్ హరిహర టెంపుల్ ఎదురుగా ఉన్న నవ గోకులం అపార్ట్మెంట్, రాంనగర్లోని మరో అధునాతన రెసిడెన్షియల్ అపార్ట్మెంట్ల విషయానికి వస్తే.. ఇది పూర్తిగా నగరపాలక ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు అయినవే. ఇదేకాక నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగానికి పన్ను రూపేనా చెల్లించాల్సింది కూడా చాలా ఎక్కువ అయితే.. తక్కువ పన్ను చెల్లిస్తున్నట్లుగా తెలిసింది. వాటన్నింటితోపాటు మరింత సమాచారాన్ని ఈ బీనా రెడ్డి అతనికి సంబంధించిన బినామీల ఆస్తులను ఒక్కొక్కటి 'మనం' వెలుగులోకి తెస్తుందని సవినంగా పాఠకులకు తెలియజేస్తున్నాం.

# అమ్మా.. మీరే మా నమ్మకం

## అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరంతర ఆందోళనకు పక్కా ప్రణాళికలు - మళ్లీ ఉద్యమానికి సిద్ధమవుతున్న జర్నలిస్టుల సంఘాలు



అనంతపురం రేంజ్ డీఐజీగా రావడం నిజంగా సీమ ప్రాంత ప్రజల అదృష్టమే. ఆమె కన్నెర్ర చేసినా, అంతెందుకు ఆమె పేరు విన్నా చాలు, తప్పు చేసే వారి వెన్నులో వణుకు పుట్టాల్సిందే. ఆ మంచి అధికారిణిపై నేడు 'మనం' నమ్మకంగా..

**అమ్మా.. మీ పైనే మా 'మనం' నమ్మకం :** సీనియర్ మనం జర్నలిస్ట్ లక్ష్మీనారాయణపై (గతంలో పలు దినపత్రికల్లో సబ్ ఎడిటర్ గా పని చేసిన చరిత్ర) దాడి చేసిన నేరపూరిత చరిత్ర కలిగిన నాయిర్ అండ్ గ్యాంగ్ వద్ద ధనం ఉంది, రాజకీయ పలుకుబడి ఉంది, అరెస్టు నుండి బయటపడేందుకు ఎంత డబ్బులు కావాలన్నా వారికి ఇచ్చేవారు ఉన్నారు. ఇది 'మనం' స్వతహాగా చెబుతున్న మాటలు కాదమ్మ.. ఇప్పటికే మీ దూతలు అందించిన విచారణలో కూడా మీకు తెలిసే ఉంటుంది. ఆమె నేర చరిత్ర, ఆమె అనంతపురం జిల్లాలో ఏమేమి చేసింది, ఎవరెవరి జీవితాలతో చెలగాటం ఆడింది, ఆమె చిటికేస్తే.. ఎందుకు ఆర్థికంగా బలంగా ఉన్న మొగోళ్లంతా వచ్చి వాలుతున్నారో అది జిల్లా పోలీసు అధికారులకే తెలియాల్సి ఉంది. అమ్మా.. ఇక మా 'మనం' బృందానికి మిగిలింది మీపైనే నమ్మకం. ఇక్కడ జరిగింది ముమ్మాటికి తప్పు. మా పాత్రికేయుడు రాతలో తప్పు చేసి ఉంటే లీగల్గా పోవాల్సింది పోయి, ఇంటికి వెళ్లి కొట్టడం నిజంగా నేరం. అందుకు సంబంధించిన వీడియోలు ఆడియోలు కూడా ఇప్పటికే రాష్ట్రమంతా చూసేసింది. 'మనం' కథనాల దెబ్బకు గీతం కాస్తా.. నిజమైన శ్రీగీతంగా మారింది. ఆ ప్రిన్సిపాల్ నాయర్కు సంబంధించిన ఎన్నో విషయాలు కూడా వెలుగులోకి వచ్చాయి. అమ్మా.. ఇక మీ మీదే మా 'మనం' నమ్మకం. మీరు జిల్లా పోలీసులకు ఆదేశించిన ఆ విచారణను ఆటకెక్కించేందుకు నాయర్ అండ్ గ్యాంగ్ పావులు కదుపుతున్నారట, ఈ నిందితులకు ఫైనాన్షియల్ బ్యాక్ బోన్గా శ్రీరంగ మెడికల్ స్టోర్ రంగా ప్రదీప్ నిలుస్తున్నాడన్నది అక్షర సత్యం. ఆయన బ్యాంకు లావాదేవీలను పరిశీలిస్తే.. ఎప్పుడెప్పుడు ఏ మేరకు ఎంత డబ్బులు డ్రా అయిందో కూడా తెలిసిపోతుంది. ఇతని ఫార్చునర్ వాహనాన్ని వాడుకునే నాయర్ అండ్ గ్యాంగ్ పలు దాడుల్లో పాల్గొనిందన్నది సుస్పష్టం. ఇక్కడ ఎవరికీ తెలియని మరో విషయం ఏమిటంటే.. ఈనెల 2వ తేదీన జరిగిన దాడి కేవలం 'మనం' జర్నలిస్ట్ లక్ష్మీనారాయణపై మాత్రమే కాదు. ఆమె కుటుంబ సభ్యులపైన కూడా మరీ ముఖ్యంగా జర్నలిస్ట్ సతీమణిపై కూడా దాడి జరిగిందన్నది కొందరికి మాత్రమే తెలుసు. డీఎస్పీ విచారణలో కూడా బాధితురాలు కన్నీటితో జరిగిన ఉదాంతాన్ని వివరించింది. అయినా దాడి జరిగి 20 రోజులు గడిచిపోయినా.. పోలీసుల విచారణ విచారణగానే సాగుతూ ఉండడం బాధాకరం. అందులోనూ మీలాంటి నిజాయితీ అధికారిణి జిల్లా పోలీసులకు ఆదేశాలు జారీ చేసినా, వారిపై మూడు ఎఫ్ఐఆర్లు నమోదైనా.. ఇంతవరకు నిందితులను అదుపులోకి తీసుకోకపోవడం బాధాకరం.










**అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరంతర ఆందోళనలకు పక్కా ప్రణాళికలు...** ప్రస్తుతం సీనియర్ జర్నలిస్ట్ 'మనం' లక్ష్మీనారాయణ సతీమణి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. దుండగులు జరిపిన ఆ దాడిలో ఆమె కూడా గాయపడింది. శారీరకంగా, మానసికంగా కృంగిపోయిన ఆమె కొద్ది రోజుల నుండి భోజనం కూడా చేయడం లేదన్న విషయం వింటుంటే కంట కన్నీరు ఆగడం లేదు. ప్రస్తుతం అనంతపురానికి దూరంగా డోన్లోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో ఆమె చికిత్స పొందుతుందని తెలిసింది. అమ్మా.. మీపైనే నమ్మకం. దుండగులకు శిక్షపడేలా 'మనం' మిమ్మల్ని ముకుళిత హస్తాలతో కోరుతుంది. ఇదిలా ఉంటే నేటికీ నాయర్ అండ్ గ్యాంగ్ ను జిల్లా పోలీసులు అరెస్టు చేయకపోవడం పట్ల దళిత కులాల ఐక్య జేఏసీ నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నేటి నుండి నిరవధిక రిలే నిరాహార దీక్షలకు వెళ్తున్నట్లు సమాచారం. వీరికి మద్దతుగా పలు జర్నలిస్ట్ యూనియన్ నాయకులు కూడా నిలుస్తున్నారని తెలిసింది. ఈ దశల వారీ ఆందోళన కార్యక్రమాలకు కేరాఫ్గా అంబేద్కర్ విగ్రహం వద్ద జడ్పీ ఎదురుగా టెంటు వేయనున్నట్లు సమాచారం.

# దేశ భద్రతకు కస్టమ్స్ అధికారులే కవచం..!



- సులభతర వాణిజ్యానికి ఐఆర్ఎస్ అధికారుల సేవలు కీలకం
- కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి
- పాలసముద్రం నాసిన్‌లో 76వ బ్యాచ్ ఐఆర్ఎస్ స్నాతకోత్సవం వైభవంగా నిర్వహణ..79 మంది ఐఆర్ఎస్ అధికారులు విజయవంతంగా శిక్షణపూర్తి
- సైబర్ నేరాలు, స్మగ్లింగ్‌పై అప్రమత్తంగా ఉండాలి..అధికారులకు మంత్రి పిలుపు

**గోరంట్ల మే 23 మనంన్యూస్** : దేశ భద్రతను కాపాడటంలోనూ, సులభతర వాణిజ్యాన్ని ప్రోత్స హించడంలోనూ పరోక్ష పన్నులు, కస్టమ్స్ అధికా రుల పాత్ర అత్యంత కీలకమని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు. శనివారం ఉదయం గోరంట్ల మండల పరిధిలోని పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇండైరెక్ట్ టాక్సెస్ నార్కోటిక్స్ (నాసిన్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన 76వ బ్యాచ్ ఐఆర్ఎస్ (కస్టమ్స్, ఇండైరెక్ట్ టాక్సెస్) స్నాతకోత్సవ కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 79 మంది అధికారులు విజయవ ంతంగా శిక్షణ పూర్తి చేసుకుని స్నాతకోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి, అక్రమ రవాణా నియంత్రణకు, అంతర్జాతీయ వాణిజ్య సౌలభ్యానికి కస్టమ్స్ అధికారుల సేవలు ఎంతో అవసరమ న్నారు. సైబర్ ఆధారిత ఆర్థిక నేరాలు, స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లు వంటి ఆధునిక సవాళ్లను ఎదుర్కొ



నేందుకుఅధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిబిఐసి ఆధునిక సాంకేతిక వ్యవస్థగా రూపాంతరం చెందుతోందని, ఫేస్‌లెస్ అసెస్‌మెంట్, ఆటోమేషన్, డేటా అన లిటిక్స్, డిజిటల్ కంప్లయన్స్ వంటి సంస్కరణలు పాలనలో పారదర్శకతను, సమర్థతను పెంచుతు న్నాయనితెలిపారుప్రజాసేవలోనిజాయితీ, నిష్పక్ష పాత ధోరణి అధికారుల విశ్వసనీయతకు పునాదు లని పేర్కొన్నారు.అధికారులు తీసుకునే ప్రతి నిర్ణయంవ్యాపారులు, పౌరుల జీవితాలపై ప్రభావం చూపుతుందని, కాబట్టి పరిపాలన మానవతా



దృక్పథంతో సాగాలని సూచించారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా అధికారులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో నాసిన్ అధికారులు, పెనుకొండఆర్డీఓఆనంద్‌కుమార్,గోరంట్ల తహ సీల్దార్ మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## గౌడనకుంట రాజీవ్ కాలనిలో త్రాగునీటి సమస్యను పరిష్కరించండి

– ఎంపీడీఓ రామారావుకు వినతి పత్రం

**అమరాపురం,మే 23,మనంన్యూస్:** అమరాపురం మండలం,తమ్మడేపల్లి పంచాయతీ, గౌడనకుంట గ్రామం వద్దగల రాజీవ్ కాలనిలో నెలకున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆ కాల నివాసులు,మహిళలు కలసి శనివారం ఎంపీడీఓ రామారావు కు వినతి పత్రం అందించి డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా కాలనీ మహిళలు మాట్లాడుతూ రాజీవ్ కాలానిలో బోరు బావులో పుష్కళంగా నీరు ఉన్నప్పటికీ కూడా కాలనిలో తాగునీటి సరఫరా చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుండడంతో తాము తాగేం దుకు గుక్కెడు నీరు కోసం నానా తంటాలు పడు తున్నామన్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి గౌడనకుంట రాజీవ్ కాలనీ వాసులకు సక్రమంగా తాగునీరు సరఫరా చేయా ల్సిందిగావారు ఎంపీడీఓను కోరారు.అదే కాలానికి చెందిన మాల మహానాడు జిల్లా సలహాదారుడు పిఎన్ శ్రీనివిసులు కాలనీ వాసులకు సంఘీ భావం తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాజీవ్ కాలనిలో నెలకున్న తాగునీటి సమస్యను



అధికారులు పరిష్కరించని పక్షంలో కాలనీ వాసులకు అండగా ఆందోళన కార్యక్రమాలు నిర్వ హించనున్నట్లు అయన తెలిపారు.ఈ కార్యక్ర మంలో గౌడనకుంట గ్రామం రాజీవ్ కాలనీ వాసు లు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జక్కేపల్లిలో తల పెట్టిన టిడిపి మహానాడును జయప్రదం చేయండి

- స్థల పరిశీలన వేదిక ఏర్పాట్లు పట్ల సమావేశం
- రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ



**మడకశిర,మే 23,మనంన్యూస్:** ఇదే నెల 27,28 న మడకశిర మండలం,మెళవాయి పంచాయతీ జక్కేపల్లి గ్రామంలో రెండు రోజులు జరిగే ఆన్ లైన్ క్లస్టర్ తెలుగుదేశం పార్టీ మహా నాడు కార్యక్రమంను విజయవంతం చేయా ల్సిందిగా రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీనారాయణ తెలిపారు. చైర్మన్ పాటు టిడిపి క్లస్టర్ కన్వీనర్,మాజీ సర్పంచ్ గుండు మల చంద్రప్ప,మెళ వాయిమాజీ సర్పంచ్ నారా యణ గౌడ, మండల కన్వీనర్ కల్లుమర్రి నాగ రాజు, నాయకులు సుబ్బారెడ్డి, నరసేగౌడ్, ఎల్ఐసి హనుమంతరాయుడు తదితరు,టిడిపి శ్రేణులు కలసి మండలంలోని జక్కేపల్లి గ్రామంలో శనివారం పర్యటించారు.ఆన్ లైన్ క్లస్టర్ హానాడు జరిగే స్థలంను వారు పరిశీలించారు.ఏర్పాట్లు పట్ల పార్టీ శ్రేణులతో వారు సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల నేపథ్యంలో ఈసారి మహానాడు కార్యక్రమాలను పొదుపు చర్యలో భాగంగా ఆన్ లైన్ ద్వారా నిర్వహించాలని తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు,సిఎం నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్న విషయం తెల్సిం దేనన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 1845 క్లస్టర్ లలో స్క్రీన్లు ఏర్పాటు చేయడం జరుగుతుంద న్నారు. దీనిలో భాగంగానే ఇదే నెల 27,28వ తేదిన నిర్వహించనున్న నేపథ్యంలో క్లస్టర్ – 8 మడక శిర మండలం, మెళవాయి గ్రామపంచా యతీలోని జక్కేపల్లి గ్రామ నందు మహానాడు నిర్వ హించేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,మండల నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అనంతరాజు



**మడకశిర,మే 23,మనంన్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రొళ్ల జడ్పీటీసీ బి.అనంతరాజు ను ఎంపిక చేయడం పట్ల వైసిపి శ్రేణులు తమ హర్షంవ్యక్తం చేసారు.వైసిపి ఆవిర్భా వం నాటి నుండి నేటివరకు అనం తరాజు పార్టీ బలోపేతం కోసం ఎన్నో అష్టకష్టాలు పడుతూ జగనన్న సైనికులకు అండగా నిలుస్తూ రొళ్ల జడ్పీటీసీ స్వాతంత్ర్య అభ్యర్థిగా ఘన విజయం సాధించిన విషయం తెల్సిందే.ఈ సందర్భంగా రొళ్ల జడ్పీటీసీ అనంతరాజు మాట్లాడుతూ తాను పార్టీ అభివృద్ధికోసం మొదటి నుండి పాటు పడుతున్న తన సేవలను గుర్తించి,తనపై ఎంతగానో నమ్మక విశ్వాసం ఉంచి వైసిపి వ్యవస్థాపక అధ్యకులు,మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి బిసి సెల్ నన్ను రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు అనంతరాజు ప్రత్యేకకృతజ్ఞతలుతెలియజేసారు. జగనన్నను మరొక్కసారి సిఎం చేసుకునేంత వరకు పార్టీ శ్రేణులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులను ప్రతి ఒక్కరిని సమన్వయంచేసకుని పార్టీ మరింతబలోపేతానికి తన వంతు బాధ్యతగా పాటు పడుతానని వైసిపి బిసిసెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అనంతరాజు తెలిపారు.

## విద్యుత్ బిల్లు రసీదు అందిన రెండు మూడు రోజుల్లో డబ్బులు కట్టి సహకరించండి



– విద్యుత్ శాఖ బిల్లు కలెక్టర్ శ్రీనివాస్

**అమరాపురం,మే 23,మనంన్యూస్:** విద్యుత్ వినియోగదారులకు తమ గృహ,షాపులు ఇతరాత్ర వాటికీ సంబందించిన విద్యుత్ బిల్లు రసీదు అందిన రెండు మూడు రోజుల్లోనే డబ్బులు కట్టి తమవంతు బాధ్యతగా సహకరించాల్సిందిగా అమరాపురం విద్యుత్ శాఖ బిల్లు కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బస్సు,రైలులలోప్రయాణం చేయాలంటే ముందుగానే డబ్బులు కట్టి ప్రయాణం చేస్తున్న విషయం తెల్సిందేనన్నారు.అదేవిదంగా ఇంటికి నిత్యావసర సరుకులు కొనుగోలు చేసేందుకు కిరాణా షాపులలో డబ్బులు చెల్లించి సరుకులు కొం టాం,ఫోన్ రీచార్జుకు కూడా ముందుగానే డబ్బులు చెల్లిస్తాం కాని తమ ఇంటి, షాపులు తదితర అవసరాలు కోసం విద్యుత్‌ను నెల రోజులుగా వాడుకుని బిల్లులు చెల్లించాలి.కావున వినియోగ దారులకు విద్యుత్ బిల్లు అందిన రెండు మూడు రోజుల్లోనే డబ్బులు చెల్లించి విద్యుత్ శాఖ కు తమవంతు బాధ్యతగా సహకరించాల్సిందిగా అమరాపురం బిల్లు కలెక్టర్ శ్రీనివాస్ కోరారు.

## మడకశిర నియోజకవర్గం వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలు అంజలికి ఘన సన్మానం

**మడకశిర,మే 23,మనంన్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వారి ఆశీస్సులతో మడకశిర నియోజకవర్గం వై సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా ఎంపికైన శ్రీమతి అంజలికి పార్టీ శ్రేణులు కలసి శాలువా కప్పి,పూల మాల వేసి ఘనంగా సన్మానించారు. మడకశిర పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వైసిపి సమన్వయకర్త ఈరల క్కప్ప ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు అంజలి మాట్లాడుతూ తనపై ఎంత గానో నమ్మక విశ్వాసంతో వైసిపి నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షు రాలుగా ఎంపిక చేసిన మాజీ సిఎం,పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.అదేవిదంగా జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్,మడకశిర ఇంచార్జ్ ఈరలక్కప్ప తదితరులకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. వైసిపి మరింత బలోపేతానికి తన వంతు బాధ్యతగా పాటు పడుతానని అంజలి తెలిపారు.ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమానికి పార్టీకి చెందిన పలువురు ప్రముఖులు, సీనియర్ నాయకులు హాజరై అంజలి గారికి శుభాకాంక్షలుతెలియజేశారు.కార్యక్రమంలోవైసిపిశ్రేణులు,పార్టీ ప్రతిని ధులు,పార్టీఅనుబంధసంఘాలనాయకులు,నాయకులు పాల్గొన్నారు.



## నిడగల్లు శ్రీ యోగా లక్ష్మీనరసింహ స్వామికి అధిక జేష్ఠమాసం ప్రత్యేక పూజలు

– దేవస్తానం ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్





**అమరాపురం,మే 23,మనంన్యూస్:** అతి పురాతనమైన నిడగల్లు క్షేత్రం కొండలో వెలసిన శ్రీ యోగా లక్ష్మీనరసింహ స్వామి వారికి అధిక జేష్ఠ మాసం సందర్బంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవస్థానం ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ తెలిపారు.ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు,పంచామృతభిషేకం,కుంకుమఅర్చనలుజరిపి,ప్రకారోత్సవం నిర్వహించి నైవేద్యం సమర్పించి,మహా మంగళహారతినిచ్చి,భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు.శ్రీ యోగా లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం అభివృద్ధి కమిటి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాక కర్నాటక,ఉమ్మడి అనంతపురము జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ముళ్ల పొదల్లో పడేసిన పసిబిడ్డ నేడు మా చేతుల్లో 'జైత్ర'గా నవ్వడం పట్ల హర్షం

వయసులోనే జీవితం ఆమెను పరీక్షించిందన్నారు.కానీ మన సమాజంలో ఇంకా మానవత్వం చనిపోలేదని మా శాఖ సిబ్బంది నిరూపించారన్నారు. సమయానికి స్పందించి ఆ చిన్నారిని రక్షించి, ప్రస్తుతం అనంతపురంలోని శిశుగృహంలో సురక్షితంగా సంరక్షిస్తున్నారన్నారు.తనతో పాటు ఏపీ ఎస్సీ పిసిఆర్ సభ్యురాలు శ్రీమతి కెజి వెంకట పద్మలతతో కలిసి ఆ చిన్నారిని శనివారం పరామర్శించాడం జరిగిందన్నారు.ఆ చిన్నారిని తమ చేతుల్లోకి తీసుకున్న క్షణం హృదయం భారమైందన్నారు.అయితే అదే సమయంలో ఒక ఆశ కూడా కలిగిందన్నారు.ఈ పాప జీవితం ఓ "జైత్ర యాత్ర" కావాలని అందుకే ఆమెకు ప్రేమగా " జైత్ర " అనే పేరు పెట్టామన్నారు.ప్రతి బిడ్డ ఈ ప్రపంచానికి ఒక వరం అన్నారు.ఆడపిల్ల భారం కాదని భవిష్యత్తు తరానికి మార్గదర్శకమన్నారు.ఒక్క క్షణిక నిర్లక్ష్యం ఒక జీవితాన్ని చీకటిలోకి నెట్టవచ్చుకానీ ఒక్క మానవీయ స్పందన ఆ జీవితాన్ని వెలుగులోకి తీసుకురాగలదని ఈపసిపాపతోరుజువైశీదన్నారు.జైత్రనవ్వు ఇకపై కన్నీటి కథ కాకూడదని,ఆమె జీవితం విజయగాథ కావాలని డాక్టర్ శ్రీనివాసమూర్తి ఆకాంక్షించారు.

## అంజన్ రెడ్డి దాడి కేసులో 6 మందిపై కేసునమోదు

**ధర్మవరం అర్బన్ మే 23 మనంన్యూస్ :** హైకోర్టు న్యాయవాది అంజన్ రెడ్డి పై బిజెపి అనుచరులు ఆసుపత్రిలో దాడి చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు న్యాయవాది అంజన్ రెడ్డి బిజెపి అనుచరులైన ప్రవీణ్ కుమార్ యాదవ్ రమేష్ యాదవ్ జూటూరు వెంకటేష్, హరీష్ బాబు పై కేసు నమోదు చేయడం జరిగిందని వన్ టౌన్ సిఐ ఇన్చార్జి రెడ్డప్ప తెలిపారు. శనివారం స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో సీఐ మాట్లాడుతూ... మరో ఇద్దరు పేర్లు తెలియాల్సి ఉందని, త్వరలోనే వారిపై కూడా కేసు నమోదు చేస్తామని తెలిపారు. కులం పేరుతో దూషించాడని హైకోర్టు న్యాయవాది అంజన్ రెడ్డి పై కేసు నమోదు;; ఇటీవల కొన్ని రోజుల కిందట హైకోర్టు న్యాయవాది అంజన్ రెడ్డి పై బిజెపి అనుచరులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి చేసిన విషయంలో ఓ కులం పేరుతో న్యాయవాది అంజన్ రెడ్డి దుర్భాషలాడాడని తెలుపుతూ అతనిపైన బత్తలపల్లి మండలం డి చెర్లోపల్లి కి చెందిన గుజ్జల రవితేజ ఎస్సీ ఎస్టీ కేసు పెట్టడం జరిగిందని వన్టౌన్ పోలీసులు తెలిపారు.

# సమాజానికి కాకర్ల తోట తిమ్మప్ప సేవలు అపారం



**బళ్ళారి, మే 23 మనం ప్రతినిధి :** సమాజానికి కాకర్ల తోట కనుగోలు తిమ్మప్ప అందించిన వివిధ సేవలు అమోఘమని, రాఘవ మెమోరియల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు, ఎన్ బసవరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి నగరంలోని రాఘవ కళామందిరంలో రాఘవ మెమోరియల్ అసోసియేషన్ నేతృత్వంలో నిర్వహించిన, కాకర్ల తోట కొనుగోలు తిమ్మప్ప 26వ వర్ధంతిని, జ్యోతి వెలిగించి, సమాజ సేవకుడు కనుగోలు తిమ్మప్ప భావచిత్తానికి పుష్పాంజలి సమర్పించి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. కాకర్ల తోట కొనుగోలు తిమ్మప్ప కారణజన్ముడని, స్వార్థ చింతనను మాని సమాజానికి వివిధ విస్తృత సేవలు అందించిన ఘనత కనుగోలు తిమ్మప్ప కి దక్కుతుందన్నారు. కాకర్ల తోట గ్రామంలో జన్మించిన కనుగోలు తిమ్మప్ప వ్యాపార కుటుంబానికి చెందిన వాడు అయినా సైతం, ఓవైపు తన భుజస్కందాలపై ఉన్న వ్యాపార బాధ్యతలను నిర్వహిస్తూ, బళ్ళారి వాణిజ్య మండలి అభివృద్ధికి తోటి వ్యాపారస్తులతో కలిసి శ్రమించడంతోపాటు, రాజకీయ రంగంలో ప్రవేశించి కౌన్సిలర్గా విజయం సాధించి తన పరిధిలోని వారు అభివృద్ధికి శ్రమించారన్నారు. అంతేకాకుండా ప్రతిష్టాత్మకంగా కంప్లి చెక్కర ఫ్యాక్టరీ, జనతా బజార్ అధ్యక్షుడిగా సేవలు అందించిన ఘనత కొనుగోలు తిమ్మప్ప కే దక్కుతుందన్నారు. రాజకీయ రంగంలో జనతా పార్టీ అధ్యక్షుడిగా సేవలు అందించినట్టు పేర్కొన్నారు. కన్నడ తెలుగు భాషల రంగస్థలం నటులను ప్రోత్సహించిన కనుగోలు తిమ్మప్ప సాంస్కృతి రంగా అభివృద్ధికి ఎంతో శ్రమించడమే కాకుండా ప్రతిష్టాత్మకంగా 1980 81లో బళ్ళారి రాఘవ జయంతి ఉత్సవాలను విజయయోత్సవంగా నిర్వహిం చినారని పేర్కొన్నారు. కనుగోలు తిమ్మప్ప నడిచిన జీవన బాట నేటి యువతకు ఆదర్శనీయమని తెలిపారు. కార్యక్రమంలో రాఘవ మెమోరియల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, కనుగోరు చెన్నప్ప, గౌరవ కార్యదర్శి ఎన్ ప్రకాష్, ఉపాధ్యక్షులు హెచ్ విష్ణువర్ధన్ రెడ్డి బాణాపురం రమేష్ గౌడ, కోశాధికారి పై ధనుంజయ సహకార దర్శి ప్రియం నటరాజ్ ఎం రామాంజనేయులు కే రామాంజనేయులు కే శ్యాంసుందర్, అనిల్ బాబు వి రామచంద్ర భీమినేని భాస్కర్ భీమినేని ప్రసాద్, రమణప్ప బజంత్రీ, లతోపాటు కాకర్ల తోట తిమ్మప్ప సదస్సులు మరియు కళాభిమానులు పాల్గొన్నారు. అనంతరం చెరుకూరి సాంబశివరావు రచించిన అంతిమ తీర్పు అనే తెలుగు నాటక ప్రదర్శన కళాభిమానుల మనసు రంజింపజేసింది.



# నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలి

- ఫజీలా స్కూల్‌ను ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్
- పలువురు ప్రముఖులు హాజరు



**ధర్మవరం అర్బన్ మే 23 మనంన్యూస్:** నేటి సమాజంలో సాంకేతికంగా ప్రగతి చెందినప్పటికీ... భావితరాలకు నైతిక విలువలతో కూడిన విద్యను బోధించి బంగారు భవిష్యత్తును అందించాలి. అని రాష్ట్ర కుటుంబ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పాఠశాల యాజమాన్యానికి సూచించారు. శనివారం ధర్మవరం మండలం నాగులూరు గ్రామంలో ఫజీలా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. మంత్రితో పాటు వేరువేరుగా హాజరైన జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ప్రముఖ చేనేత పారిశ్రామికవేత్త, తెలుగు దేశం నాయకులు సంధా రాఘవ, మాజీ మంత్రి శంకరనారాయణ లు పుష్పగుచ్ఛం అం దించి సాధారణంగా ఆ పాఠశాల యాజమాన్యశీ స్టార్ ఖలీల్,అస్లాం, ముక్తార్, సైపుల్లా, అక్రమ్, షాహుల్ లు స్వాగతం పలికారు. అనంతరం అంగరంగ వైభవంగా మంత్రి చేతుల మీదుగా పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతా వరణంలో పాఠశాలను నిర్మాణం చేయడం ఎంతో హర్షనీ యమన్నారు. విద్యార్థులకు విలువైన బోధన బోధించి పాఠశాల పేరు ప్రఖ్యాతలు నలు మూలల వ్యాపించేలా పాఠశాల యాజమాన్యం కృషి చేయాలని మంత్రి కోరారు. సాంకేతికంగా విద్యార్థులు తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థు లను తరగతి గదికే పరిమితం చేయకుండా క్రీడలో పట్ల విద్యార్థినీ, విద్యార్థులకు తర్ఫీది ఇవ్వాలని ఆయన తెలిపారు. అనంతరం ఆ పాఠశాల డైరెక్టర్లు మాట్లాడుతూ సమాజం మారుతున్న కొద్ది విద్యార్థుల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో డిజిటల్ విద్యా బోధన, విలువలతో కూడిన బోధన అందిస్తామని వివరించారు. అదేవిధంగా ప్రతి తరగతి గదికిఏసీసౌకర్యంకల్పించినట్లువారు వివరించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.








# శ్రీసత్యసాయి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులుగా జి. సురేష్ కుమార్

- రేషన్, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన సమస్యలపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చు
- ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతమే లక్ష్యం...సురేష్ కుమార్

**పుట్టపర్తి మే 23 మనం న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'జాతీయఆహారభద్రత చట్టం-2013' అనుబంధంగా ఏర్పాటైన శ్రీసత్యసాయి జిల్లా విజిలెన్స్ కమిటీసభ్యులుగాజి.సురేష్ కుమార్ నియమితులయ్యారు. శనివారం పుట్టపర్తిలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ సజావుగా సాగేందుకు ప్రతి జిల్లాలోనూ ప్రజాప్రతినిధులతో పాటు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి ఉంటారని తెలిపారు. వీరితో పాటు వినియోగదారుల సంఘాల నుండి ముగ్గురు సభ్యులను కమిటీలోకి తీసుకున్నట్లు సురేష్ కుమార్ వివరించారు. ఇందులో భాగంగా పుట్టపర్తికి చెందిన రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ జి. సురేష్‌కుమార్,ధర్మవరంవినియోగదారుల సంఘం జాయింట్ సెక్రటరీ పళ్లెం జనార్ధన, మరియు



మణిమాలలను ఈ కమిటీలోకి ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు.జిల్లావ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, వాటిని తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్క రిస్తామని, తద్వారా వినియోగదారులకు నష్టం జరగకుండా చూస్తామనిసురేష్‌కుమార్‌స్పష్టంచేశారు. ముఖ్యంగా రేషన్ డిపోలలో బియ్యం, ఇతరసరుకులు సకాలంలోఅందకపోవ డం.సరు కుల పంపిణీలో తక్కువ తూకం వేయడం, అవినీతి లేదా నిర్లక్ష్యం ప్రదర్శించడం.అంగన్‌వాడీ కేంద్రాల లోఆహార పంపిణీ లోపాలు.పాఠశాలల మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపించడం లేదా సరఫరా సమస్యలు ఉండడం. ఇలాంటి సమస్యలు ఏవైనా ఉంటేప్రజలునేరుగాతనదృష్టికి తీసుకురా వచ్చని, జిల్లా యంత్రాంగం ద్వారా వాటిని తూచా తప్పకుండా పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. వినియోగదారుల సంఘాలసభ్యులను జిల్లా విజిలెన్స్ కమిటీకి ఎంపిక చేసినందుకు గాను జిల్లా వినియోగదారుల సంఘం తరఫున జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి కి సురేష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# మహానాడులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

- వర్చువల్ విధానంలో మహానాడు విజయవంతం చేద్దాం
- నారా లోకేష్ టెలీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న శ్రీరామ్
- పార్టీ శ్రేణులకు ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు
- అనంతరం పార్టీ నేతలతో మహానాడుపై సమావేశం



**ధర్మవరం అర్బన్ మే 23 మనంన్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహానాడు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. మహానాడు ఏర్పాట్లపై జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పార్టీ శ్రేణులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన ధర్మవరం టీడీపీ కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ టెలీ కాన్ఫరెన్స్ లో చెప్పిన అంశాలను శ్రీరామ్ శ్రేణులకు వివరించారు. పొదుపు చర్యల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు ఈసారి హైబ్రిడ్ పద్ధతుల్లో మహానాడును నిర్వహించాలని పార్టీ నిర్ణయించినట్టు తెలిపారు. మంగళగిరి టీడీపీ ప్రధానకార్యాలయంలోకొంత మందితో మహానాడును నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ నెల 27,28వతేదీల్లోజరగనున్నమహానాడులో సుమారు 20 తీర్మానాలను ప్రవేశపెట్టబోతు న్నారని.. మహానాడు-2026ను స్త్రీ శక్తి థీమ్‌తో నిర్వహించాలని టీడీపీ పొలిట్ బ్యూరో నిర్ణయిం చిందన్నారు. ఒక పండుగ వాతావరణంలో నిర్వహించుకునే మహానాడులో ధర్మవరం పరిధి లోని అన్ని క్లస్టర్లలో విజయవంతం చేయలన్నారు. నియోజకవర్గంలో మొత్తం 12 క్లస్టర్లు ఉన్నా యని..ఎక్కడికక్కడ ఆయా క్లస్టర్ల పరిధిలో మహానాడుకి ఏర్పాట్లు చేయాలన్నారు. కేఎస్ఎస్, బూత్, గ్రామ స్థాయి, అనుబంధ కమిటీల సభ్యులందరినీ మహానాడుకు ప్రత్యేకంగా ఆహ్వానించి, వారందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కార్యకర్త ఇందులో భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. ఈ రెండు రోజుల్లో పార్టీ సీనియర్ నాయకులకు సన్మానం చేయనున్నట్టు తెలిపారు. మొదటి సారి వర్చువల్ విధానంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు...

# తాడిమర్రి మండలంలో గ్యాస్ సరఫరా సమస్యలపై ప్రజలు సహకరించాలి

- అమరావతి ఏజెన్సీ లోపాల వల్లే మార్పు జిపిఆర్ సిబ్బందిపై ఆగ్రహం సరికాదు
- ఎస్సీ జన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే కుళ్లాయప్ప



**బత్తలపల్లి, మే 23 మనంన్యూస్ :** తాడిమర్రి మండలంతో పాటు బత్తలపల్లి పరిసర ప్రాంతాల్లో గ్యాస్ సరఫరాకు సంబంధించి వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు ఎస్సీ జన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే కుళ్లాయప్ప ధర్మవరం ఎర్రగుంటలో జీపీఆర్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో అమరావతి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ పరిధిలో ఉన్న అనేక కనెక్షన్ల విషయంలో డెలివరీ చేయక పోయినా డెలివరీ చేసినట్లు నమోదవడం, వినియోగదారుల ఫిర్యాదులు, ఇతర నిర్వహణ లోపాలు వంటి అంశాలు అధికారుల దృష్టికి వెళ్లినట్లు తెలిసిందన్నారు. ఈ నేపథ్యంలో ఆయా సమస్యలను గుర్తించిన సంబంధిత అధికారులు వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జిపిఆర్ గ్యాస్ ఏజెన్సీకి మార్చినట్లు సమాచారం అందిందని తెలిపారు. అయితే డిస్ట్రిబ్యూటర్ మార్పు ప్రక్రియలో వినియోగదారుల వివరాల బదిలీ, బుకింగ్ వ్యవస్థ మార్పులు, డేటా నవీకరణ వంటి సాంకేతిక కారణాల వల్ల ప్రస్తుతం కొంత ఆలస్యం ఏర్పడుతోందన్నారు. ముఖ్యంగా తాడిమర్రి మండలంలోని పలు గ్రామాల్లో ఈ సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రస్తుతం ఎదురవుతున్న సమస్యలు జిపిఆర్ గ్యాస్ ఏజెన్సీ వల్ల కాకుండా గత వ్యవస్థ నుంచి కొత్త డిస్ట్రిబ్యూటర్‌కు మార్పు ప్రక్రియలో ఏర్పడిన ఇబ్బందుల కారణంగా ఉన్నాయని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం జిపిఆర్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది గ్రామాలకు వెళ్లి వినియోగదారుల వివరాలను సరిచేయడం, పెండింగ్ బుకింగ్‌లను పరిశీలించడం, సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావడం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. జిపిఆర్ ఏజెన్సీతో సిబ్బందితో మాట్లాడినప్పుడు వారు కొన్ని ప్రాంతాల్లో ఏజెన్సీ సిబ్బందిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంలి , దుర్భాషలు మాట్లాడడం, వాగ్వాదాలకు దిగడం వంటి ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు . సమస్య పరిష్కారం కోసం పనిచేస్తున్న సిబ్బందిని ఇబ్బంది పెట్టకుండా ప్రజలు సహకరించాలని, ఏవైనా సమస్యలు ఉంటే శాంతియుతంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. తాడిమర్రి మండలంలో గ్యాస్ సరఫరా పూర్తిగా సాధారణ స్థితికి చేరే వరకు సంబంధిత అధికారులు, జిపిఆర్ గ్యాస్ ఏజెన్సీ మరియు ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని, అపోహలకు లోనుకాకుండా ప్రతి ఒక్కరూ సహనం పాటించాలని సాకే కుళ్లాయప్ప విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఎస్పి అధ్యక్షుడు సాకే వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు



**అనంతపురం, మే 23 మనంన్యూస్ :** విజయ్ అకాడమీ డైరెక్టర్ విజయ్ విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెడుతూ తోటి అకాడమీలపై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని పలు ఎడ్యుకేషన్ అకాడమీ నిర్వాహకులు గిరీష్ కుమార్, సంగమేష్, అఖిలేష్ నాయుడు పేర్కొన్నారు. విజయ అకాడమీ అబద్ధపు ప్రచారాలతో ఎస్సీ, ఎస్టీల విద్యార్థులకు ఉచిత హాస్టల్, కోరిన కాలేజీలలో సీట్లు ఇప్పిస్తానంటూ మభ్యపెడుతూ విద్యార్థుల నుండి వేలాది రూపాయల దండుకుంటూ తప్పుడు వాగ్దానాలతో మోసం చేస్తున్నాడని అకాడమీ జేఏసీ నాయకులు ఆరోపించారు. నగరంలోనితప్పుడు ప్రచారాలతో ఎంతకాలం మోసం చేస్తావంటూ వారు ప్రశ్నించారు. నిరుద్యోగులు నగరంలో దాదాపు 30 ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీలు నిర్వహిస్తూ ఉపాధి పొందుతున్నామని, తాము ఏనాడు తప్పుడు వాగ్దానాలు, తప్పుడు ప్రచారాలతో విద్యార్థులను, తల్లిదండ్రులను మభ్య పెట్టలేదని వారు స్పష్టం చేశారు. విద్యార్థులకు ఎన్ని ర్యాంకులు వచ్చినా.. ప్రభుత్వ కళాశాలలో, పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత సీట్లు ఇప్పిస్తానంటూ విజయ్ తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అనంతరం వారిని ప్రైవేట్ కళాశాలలో పేమెంట్ సీట్లను ఇప్పించి దండుకుంటున్నాడని, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వారు స్పష్టం చేశారు. విజయ్ అకాడమీ చేస్తున్న మోసాలపై గతంలో తాము పోలీసులకు ఫిర్యాదు చేయగా, విజయ్ అకాడమీ నిర్వాహకులు తమను అభ్యర్థించడంతో కేసును ఉపసంహరించుకున్నామని చెప్పారు. ఇప్పటికైనా తోటి అకాడమీ కేంద్రాలపై తప్పుడు ప్రచారాలు, ఆధారాలు లేని ఆరోపణలు చేయడం మానుకొనిబుద్ధిగామసులుకోవాలని వారు సూచించారు. ముమ్మందు ఇలాంటి పరిస్థితులే కొనసాగితే తాము జిల్లా ఉన్నతాధికారులకు విజయ్ అకాడమీ మోసాలపై లిఖితపూర్వక ఫిర్యాదు చేస్తామని వారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో రమణ, నరసింహ, చంద్ర, లోకేష్, రుద్ర, రామ్మోహన్, లక్ష్మీ నరసింహ, అక్కులప్ప, పురుషోత్తం నాయక్, మురళి, కీర్తి, మదర్ థెరిస్సా ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల రక్షణ కోసం ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తే సమాజంలో స్థిరమైన మార్పు సాధ్యం

**రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు శ్రీనివాసమూర్తి**



**మడకశిర,మే 23,మనంన్యూస్:** పిల్లల హక్కుల రక్షణ కోసం ప్రభుత్వం,స్వచ్ఛంద సేవా సంస్థలు కలసి పని చేస్తే సమాజంలో స్థిరమైన మార్పులు సాధ్యమ వుతుందని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ శ్రీనివాస మూర్తి తెలిపారు. అనంతపురంలో ఆర్‌డిటి డైరెక్టర్ మంచో ఫెర్రర్, విశాల ఫెర్రర్‌లను అయన మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు బాలల హక్కులు పరి రక్షణ పట్ల చర్చించారు. బాలల రక్షణ వ్యవస్థలను ప్రభుత్వం, ఆర్‌డిటిసమన్వయంతోమరింత బలోపేతం చేయాల్సిన అవసరంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ మాంచ్ ఫెర్రర్‌తో భేటీ సందర్భంగాసమావేశం ఎంతో ఫలప్రదంగా సాగిందన్నారు. పిల్లల సంక్షేమం, రక్షణపై వారు చూపిన ఆసక్తి, ప్రోత్సాహం ఎంతో అభినందనీయమన్నారు. ఏది ఏమైనను బాలల హక్కులు పరిరక్షణ కోసం తన వంతు బాధ్యతగా పాటు పడుతానని శ్రీనివాసమూర్తి తెలిపారు.

# పండిత్ దీన్ దయాల్ ప్రశిక్షణ తరగతులకు హాజరైన ఎం.నరసింహమూర్తి




**లేపాక్షి, మే 23 మనంన్యూస్ :** పెనుగొండలో జరుగుతున్న భారతీయ జనతా పార్టీ పండిత్ దీన్ దయాల్ ప్రశిక్షణ తరగతులకు లేపాక్షి మండల బిజెపి మండల అధ్యక్షులు ఎం నరసింహమూర్తి పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్ర మంలోకాలాంశానికి అధ్యక్షత వహించిన జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్రకి మరియు వక్తగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి శ్రీ సంధి రెడ్డి శ్రీనివాస్‌ని స్వాగతం పలికి వారిని నరసింహమూర్తిగారు సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి లేపాక్షి మండల బిజెపి సీనియర్ నాయకులు ఆదిమూర్తి పాల్గొన్నారు.

# అనుమతులు లేని శ్రీ చైతన్యపై చర్యలు తీసుకోవాలి

**అనంతపురం, మే 23 మనంన్యూస్ :** నగరంలో ఉన్న శ్రీచైతన్య బ్రాంచ్‌లకు నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ అనుమతులు లేవని, వాటిపై చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి మన్నల సిద్ధు కోరారు. శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్‌బాబుకు వినతి పత్రం అంద జేశారు. ఈసందర్భంగా సిద్ధు మాట్లాడుతూ విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలను వేల రూపాయలకు ఆన్ లైన్‌ఊ లో జొమాటో, స్విగ్గీ మాదిరిగా తల్లితండ్రుల ఇళ్లకు డెలివరీ చేస్తూ ఆ డెలివరీ కాస్ట్ ను కూడా విద్యార్థుల తల్లిదండ్రులపై మోపుతున్నారన్నారు. ధనార్జనే ధ్యేయంగా లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న ఇలాంటి విద్యా సంస్థలు గుర్తింపుని రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. నగర కార్యదర్శి ఆకుల అశోక్, వెంకట్ సాయి పాల్గొన్నారు.



# పరిశుభ్రత లోపిస్తే....ప్రజా ఆరోగ్య క్షీణిస్తుంది




■ ప్రజల భాగస్వామ్యంతోనే...స్వచ్ఛలో మార్పు సాధ్యం ■ కాలువల్లో చెత్త వేయడం వల్లే వర్షాకాలంలో ఇబ్బందులు ■ ప్రజా వ్యవస్థలో మార్పు రావాలి

**ధర్మవరం అర్బన్, మే 23, మనం న్యూస్ :** మనచుట్టూఉన్నపరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కుంటే... ప్రశాంతమైన వాతావరణంతో పాటు ప్రజా ఆరోగ్యం కూడా బాగుంటుందని, పరిశుభ్రత లోపిస్తే... ప్రజా ఆరోగ్యం క్షీణిస్తుంది ప్రజల భాగస్వామితో సమాజంలో మార్పు రావాలని రాష్ట్ర కుటుంబ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజలకు పిలుపు నిచ్చారు. శనివారం ధర్మవరం పట్టణంలోని పోతుకుంట శివాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్‌తో పాటు జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి స్వయంగా పార పట్టుకుని రోడ్డు పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, కార్యక్రమం నిర్వహించిన ప్రాంతాన్ని స్వయంగా శుభ్రపరిచారు. అనంతరం స్థానిక ప్రజలతో మరియు మున్సిపల్ కార్మికులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొని స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఒక స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, తద్వారా స్వర్ణ ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మరింత విస్తృత స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలనే లక్ష్యంతో ఆపరేషన్ క్లీన్ స్వీప్ పేరుతో మే 22 నుండి జూన్ 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి వారంలో రెడ్ స్పాట్స్, ఎల్లో స్పాట్స్ గుర్తించి శుభ్రపరచడం, రెండో వారంలో డ్రైన్లు, కాలువలు, నాళాలను శుభ్రపరచడం, మూడో వారంలో నివాస ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు, నాలుగో వారంలో వాణిజ్య ప్రాంతాల్లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలోని 123 అర్బన్ లోకల్ బాడీల్లో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నిర్మాణం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. క్లీన్‌లీనెస్ ఈజ్ నెక్స్ట్ టు గాడ్‌లీనెస్ అని మహాత్మా గాంధీ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ, పరిశుభ్రతకు మన జీవితంలో ఎంతో ప్రాధాన్యత ఉంద న్నారు. పరిశుభ్రత అనేది కేవలం శుభ్రతకే సంబంధించిన అంశం కాదని, అది ఆరోగ్యానికి, ఆర్థికాభివృద్ధికి, సామాజిక బాధ్యతకు కూడా సంబంధించిన అంశమని తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ 2014 అక్టోబర్ 2న ప్రారంభించిన స్వచ్ఛ భారత్ మిషన్ దేశంలో గొప్ప మార్పుకు నాంది పలికిందన్నారు. వేల కోట్ల రూపాయల నిధులతో దేశవ్యాప్తంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా, ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమంగా మార్చారని పేర్కొన్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా సుమారు 12 కోట్ల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం ద్వారా మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే ప్రయత్నం జరిగిందన్నారు. పరిశుభ్రత లేమి కారణంగా దేశ జీడీపీలో దాదాపు 6 శాతం నష్టం వాటిల్లుతోందని వరల్డ్ బ్యాంక్ నివేదికలు సూచిస్తున్నాయని, అందువల్ల పరిశుభ్రత ఒక ఆర్థిక సంస్కరణగా కూడా భావించాల్సిన అవసరం ఉందన్నారు. ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ గ్రామాలు, పట్టణాల నిర్మాణం ద్వారా ప్రతి ఏడాది లక్షలాది మంది ప్రాణాలు కాపాడబడుతున్నాయని, ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతోందని వివరించారు. ధర్మవరం పట్టణాన్ని స్వచ్ఛమైన, ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని మంత్రి స్పష్టం చేశారు. మున్సిపల్ కార్మికులు ప్రతిరోజూ కష్టపడి పని చేస్తున్నారని,ప్రజలుకూడాసామాజిక బాధ్యతతో వ్యవహరించాలనికోరారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం, కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పడేయడం వంటి చర్యల వల్ల డ్రైనేజీలు మూసుకుపోయి వర్షాల సమయంలో రోడ్లపై మురుగునీరు చేరేపరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భవిష్యత్ తరాల ఆరోగ్యకరమైన జీవనానికి ఇవి ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం శుభపరిణామమని అన్నారు. ధర్మవరం మున్సిపాలిటీలో మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆధ్వర్యంలో భారీ స్థాయిలో కార్యక్రమం ప్రారంభించడం అభినందనీయమన్నారు. పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే అధికారులతో పాటు మున్సిపల్ సిబ్బంది, ప్రజలు కూడా భాగస్వాములు కావాలని తెలిపారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందనిపేర్కొన్నారు.ధర్మవరాన్ని ఆదర్శవం తమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకుమంత్రిసత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఇన్చార్జి ఆర్డీవో బి సువర్ణ, ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మున్సిపల్ ఈ.ఈ సాయికృష్ణ, డి.ఈ వీరేష్, ప్రకాష్, టిపిఆర్ఓ, శానిటరీ ఇన్స్పెక్టర్లు, స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు, మున్సిపల్ కార్మికులు, పాల్గొన్నారు.



## చికిత్స పొందుతూ మహిళా మృతి



**బత్తలపల్లి, ఏప్రిల్ 23 మనంన్యూస్ :** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న మహిళ భూమే శివమ్మ(31) మృతి చెందినట్లు ఎస్సై సోమశేఖర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ తాడిమర్రి మండలం నార్సింపల్లి గ్రామానికి చెందిన భూమే దివ్యప్రసాద్ భార్య భూమి శివమ్మలు ద్విచక్ర వాహనంలో బత్తలపల్లి మండలం దంపెట్లలో జరుగుతున్న శుభకార్యానికి వెళుతున్నారు. అయితే అదే సమయంలో భూమే శివమ్మ వాహనాన్ని నడుపుతుండగా మండలం పరిధిలోని చిత్రావతి దగ్గరలో కుక్క అడ్డం రావడంతో అదుపుతప్పి వాహనం బోల్తా పడింది అందులో శివమ్మ తలకు తీవ్రంగారక్త గాయాలు కావడంతో స్థానికులు ఆర్డిటి ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ చికిత్స పొందుతూ మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్సలు పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతురాలు భర్త ఫిర్యాదు వరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు వీరికి ఒక కుమార్తె కుమారుడు ఉన్నట్లు తెలిపారు.

## కారు బోల్తా - ఐదుగురికి గాయాలు



**చిలమత్తూరు, మే 23, మనంన్యూస్ :** మండల పరిధిలోని 44 నెంబర్ జాతీయ రహదారిమీద పెద్దనపల్లి వద్ద శనివారం తీవ్ర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి బోల్తా పడింది. కారులో 5 మంది ఉన్నారు. అందరూ ఒకే కుటుంబసభ్యులు.వాహన యజమాని సుబ్రహ్మణ్యం ఆయన తమ్ముడు మధు, వారి కుటుంబ సభ్యులు జ్యోతి, పిల్లలు కావ్య తేజస్వ,లతశ్రీఉన్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అయితే ఎవరికీ ప్రాణాపాయ పరిస్థితి లేదని ఎస్సై శ్రీధర్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



# వడ్డెర్లకు మరిన్ని సబ్సిడీలు కల్పించాలి



వాహనాల కొనుగోలుకు ఫైనాన్స్ సౌకర్యాలు అందించాలి : వడ్డే సిమెంట్ పోలన్న

**అనంతపురం, మే 23 మనం న్యూస్ :** అనంతపురం నగరంలోని పెన్నార్ భవన్‌లో వడ్డెర్లకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 92 జీవోపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ జీవో ద్వారా కల్పిస్తున్న 33 శాతం రిజర్వేషన్లు, 50 శాతం రాయితీలపై అధికారులు వడ్డెర సంఘం నాయకులకు, వడ్డెర కులస్తులకు వివరించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వడ్డెర కులస్తులకు అండగా నిలుస్తోందన్నారు. 92 జీవో ద్వారాకొండ క్వారీ పనుల్లో రిజర్వేషన్లు, రాయితీలు కల్పించడం వడ్డెర కుటుంబాలకు ఆర్థికంగా ఎంతోఉపయోగపడుతుందని తెలిపారు. అదే విధంగా వడ్డెర కులస్తులకు మరింత శాతం సబ్సిడీలు కల్పించాలని, క్వారీల క్రషర్లకు ఏంఈ ఏంఎస్ ద్వారా ఋణాలు అందజేయాలని, జెసిబి, హిటాచి, టిప్పర్లకు వాహనాల కొనుగోలు లో ప్రభుత్వం ప్రత్యేక ఫైనాన్స్ సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. చెల్లింపుల విషయంలో కూడా సబ్సిడీ, వడ్డీ రాయితీలు అందించి వడ్డెర కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం ద్వారా వడ్డెర కులస్తులకు సబ్సిడీ రుణాలు అందజేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, నారా లోకేష్ కు తెలియజేస్తామని వడ్డే సిమెంట్ పోలన్న తెలిపారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో వడ్డెర్ల సమస్యలను తెలుసుకొని అండగా నిలిచారని, వడ్డెర సంఘం నాయకుల కృషితోనే 92 జీవో సాధ్యమైందని పేర్కొన్నారు. అధికారులు తెలిపిన ప్రకారం వడ్డెర్లు 25 మంది సభ్యులతో సొసైటీలు ఏర్పాటు చేసుకుని జూన్ 15వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఆర్థికంగా ఉన్నవారు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వడ్డెర సంఘం నాయకులు, వడ్డెర కుల బాంధవులు పాల్గొన్నారు.

## వార్డుల పునర్విభజనలో తుంపర్తి కాలనీని మున్సిపాలిటీకి కలపాలి

- జనాభా పట్టిక విడుదల చేసి ఎస్సీ, ఎస్టీ బీసీ రిజర్వేషన్లను కాపాడాలి

**ధర్మవరం అర్బన్ మే 23 మనంన్యూస్ :** ధర్మవరం మున్సిపాలిటీ విడుదల చేసిన వార్డుల పునర్విభజన ప్రాథమిక నోటిఫికేషన్‌లో తీవ్ర లోపాలు, సరిచేయాలని ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య కు మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. రాజ్యాంగ విరుద్ధ అంశాలు ఉన్నాయని బహుజన సమాజ్ పార్టీ బీఎస్పీ జిల్లా అధ్యక్షులు,ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాకే వినయ్ కుమార్ మరియు ఆర్‌ఎస్‌పీ పార్టీ రాష్ట్ర నాయకుడు మంజుల నరేంద్ర ఏపీ ఎమ్మార్పీఎస్ వెంకటేష్ మాట్లాడుతూ ధర్మవరంలో,వార్డుల వారీ జనాభా పట్టికను బహిర్గతం చేయకుండా వార్డుల సరిహద్దులు నిర్ణయించడం వల్ల ఎస్సీ ,ఎస్టీ, బీసీ రిజర్వేషన్లకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు.ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల సంఖ్యను 40 నుంచి 48కు పెంచుతున్న నేపథ్యంలో తుంపర్తి కాలనీలో నివసిస్తున్న వేలాది మంది పేద కుటుంబాలను మున్సిపాలిటీలో విలీనం చేయకుండా మినహాయించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే వార్డుల వారీ జనాభా పట్టికను విడుదల చేసి,ఎస్సీ ఎస్టీ మరియు బీసీ రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలని,తుంపర్తికాలనీని మున్సిపాలిటీ పరిధిలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు.ప్రజల అభ్యంతరాల పరిశీలన కోసం అదనపు గడువు ఇచ్చి బహిరంగ ప్రజా విచారణ నిర్వహించాలని కోరారు అధికారులు ప్రజల అభ్యంతరాలను



పరిగణనలోకి తీసుకోకుండా తుది నోటిఫికేషన్ విడుదల చేస్తే ప్రజా ఉద్యమాలతో పాటు చట్టపరమైన పోరాటం కూడా చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ ఇన్‌చార్జ్ కుమ్మర హరికృష్ణ,ఎస్సీ జన సంఘం నేత సాకే కుళ్లాయప్ప, బీఎస్పీ నాయకులు రాచర్ల నారాయణస్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తన కాయలు అందించాలి

**విత్తన శుద్ధి కేంద్రంని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి నారాయణ్ నాయక్**



**ధర్మవరం అర్బన్ మే 23 మనంన్యూస్ :** రైతులకు రైతుపై రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వేరుశనక్కాయలను నాణ్యతగా శుద్ధి చేసిన వాటిని అందించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నారాయణ నాయక్,ప్రాసింగ్ ప్లాంట్ యజమానులను ఆదేశించారు. శనివారం ధర్మవరం పట్టణంలోనే శ్రీ సాయి సీడ్స్ విజేత అగ్రిటెక్ ప్రాసింగ్ ప్లాంట్ లను జిల్లా వ్యవసాయ అధికారి నారాయన నాయక్ మరియు ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్ సుబ్బయ్య పరిశీలించడం జరిగింది. విత్తన శుద్ధి కేంద్రంలో ఏర్పాటు చేసిన స్టోన్ రిమూవర్ యంత్రాన్ని పరిశీలించారు. వేరుశనగ సేకరణ మరియు సరఫరా చేయటానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రాసింగ్ ప్లాంట్ యజమానులను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సకాలంలో విత్తన పంపిణీకి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్ సుబ్బయ్య ని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముస్తఫా మరియు విజేత అగ్రిటెక్ యజమాని కొండారెడ్డి, పాల్గొన్నారు.

## రక్షణ చట్టాలపై మహిళలు అవగాహన పెంపొందించుకోవాలి

**చిలమత్తూరు ఎస్సై శ్రీధర్**



**చిలమత్తూరు, మే 23, మనంన్యూస్ :** మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు రూపొందించిన చట్టాలపై మహిళలు అవగాహన పెంపొందుంచు కోవడం చాలా అవసరమని స్థానిక ఎస్సై శ్రీధర్ పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మహిళా చట్టాలపై అవగాహనా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతకు రక్షణ చట్టాలు ఎంతో తోడ్పడుతాయని అన్నారు. ఈ చట్టాలు మహిళల పట్ల వివక్షను రూపుమాపి, వారిని అన్ని రంగాల్లో సమానంగా నిలబెట్టడానికి దోహదపడుతాయన్నారు. గృహహింస నిరోధక చట్టం, బాల్యవివాహల నిరోధక చట్టం, నిర్భయ చట్టం, మన రాష్ట్రంలో దిశా వంటి చట్టాలు ఉన్నాయని గుర్తుచేశారు. శారీరక, మానసిక, లైంగిక, ఆర్థిక వేధింపుల నుంచి గృహహింస చట్టం రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడితే చట్టాల ద్వారా రక్షణ పొందాలని, ధైర్యంగా తమను సంప్రదించాలని సూచించారు.

## రేషన్ కార్డు లబ్ధిదారులు వెంటనే ఇకెవైసి చేసుకోండి

**– తహసీల్దార్ మైనుద్దీన్**



**మడకశిర,మే 23,మనంన్యూస్:** మడకశిర మండలంలోని రేషన్ కార్డు లబ్ధిదారులు వెంటనే ఇకెవైసి చేసుకోవాల్సింది మడకశిర ఇంచార్జ్ తహసీల్దార్ మైనుద్దీన్ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ శ్రీసత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాలు మేరకు ప్రతి కార్డు లబ్ధిదారుడు ఇకెవైసి చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. మడకశిర మం డలంలో ఉన్న అన్ని చౌక దాన్యపు డిపోల షాపులనందు ఇప్పటివరకు ఈ కేవైసీ చేసుకొని వారు 3345 మంది యూనిట్స్ ఉన్నాయన్నారు. ఇంకా ఈ కేవైసీ చేసుకొని వారు సంబంధిత డీలర్ దగ్గర గాని, సచివాలయం నందుగాని వెంటనే ఈ కేవైసీ చేసుకొన వలసినదిగా అయన తెలియజేసారు. ఇ కెవైసి చేసుకొనని ఎడల వారీ పేర్లును రేషన్ కార్డు నుండి తొలగించబడతాయన్నారు. కావున ప్రతి రేషన్ కార్డు లబ్దిదారుడు ఈ కేవైసీ పూర్తిచేసుకోవాల్సిందిగా అయన తెలిపారు. ప్రస్తుతం ఇకెవైసి చేసుకోక పోతే మాత్రం తిరిగి వారు కొత్తగా నమోదు చేసుకోవడానికి కూడా వీలుఉండదన్నారు. కావున అందరికి ఇదే అవకాశమన్నారు. అలాగే మే మాసం 31 వరకు మాత్రమే ఇకెవైసి చేసుకొనడానికి అవకాశముందని ఇంచార్జ్ తహసీల్దార్ మైనుద్దీన్ తెలిపారు.

# వడ్డెర్లకు 92 జీవోపై అవగాహన సదస్సు

**– 33 శాతం రిజర్వేషన్, 50 శాతం రాయితీలపై అధికారుల వివరణ**



**అనంతపురం, మే 23 మనంన్యూస్ :** నగరంలోని పెన్నార్ భవన్‌లో వడ్డెర్లకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 92 జీవోపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ జీవో ద్వారా కల్పిస్తున్న 33 శాతం రిజర్వేషన్లు, 50 శాతం రాయితీలపై మైనింగ్ డిడి ఆదినారాయణ, బిసి వెల్ఫేర్ అధికారిని కుష్బూ కొఠారి, డిస్ట్రిక్ట్ సొసైటీ రిజిస్టర్ అధికారిని అరుణ కుమారి, ఇండస్ట్రియల్ అధికారి నిశాంత్, ఓబుల్‌రెడ్డి, వడ్డెర సంఘం నాయకులకు, వడ్డెర కులస్తులకు వడ్డెర సంఘం నాయకులకు, వడ్డెర కులస్తులకు వివరించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవళ్ళ మురళి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేశులు, ఉపాధ్యక్షుడు వడ్డే సిమెంట్ పోలన్నతో పాటు పలువురు వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వడ్డెర కులస్తులకు అండగా నిలుస్తోందన్నారు. 92 జీవో ద్వారా కొండ క్వారీ పనుల్లో 33 శాతం రిజర్వేషన్లు, 50 శాతం రాయితీలు కల్పించడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత్రమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో వడ్డెర్ల సమస్యలను తెలుసుకొని అండగా నిలిచారని, వడ్డెర సంఘం నాయకుల కృషితోనే 92 జీవో సాధ్యమైందని పేర్కొన్నారు. అధికారులు తెలిపిన ప్రకారం వడ్డెర్లు 25 మంది సభ్యులతో సొసైటీలను ఏర్పాటు చేసుకుని జూన్ 15వ తేదీ లోపు దం ఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఆర్థికంగా స్థిరంగా ఉన్నవారు ఈ అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని అవగాహన కల్పిం చారు. అదేవిధంగా వడ్డెర సంఘం నాయకులు, జిల్లాలో ఎక్కడైనా వడ్డెర్లు అప్లై చేసుకునే అవకాశం కల్పించాలని, క్రషర్లకు సంబంధించిన ఆర్థిక సబ్సిడీలు ఇవ్వాలని, పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వడ్డెర సంఘం నాయకులు లాయర్ శీనా, బూషి, రామంజి, లక్ష్మీదేవి, సరళ, సుధాకర్, లక్ష్మన్న, వెంకటరాముడు, రవి, యాలేరు నాగేంద్ర, తిరుపతయ్య, ఆదినారాయణ, ఆనంద్, సుబ్బరాయుడు, కదరప్ప, గుర్రప్ప, యాడికి శేఖర, రాజు, శ్రీరాములు,దలవాయిరవితదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్దలతో ప్రశాంతవాతా వరణంలో బక్రీద్ పండుగను జరుపుకోండి

**– అర్బన్ సీఐ సుబ్రహ్మణ్యం**

**మడకశిర,మే 23,మనంన్యూస్:** భక్తి శ్రద్దలతో,ప్రశాంతవాతావరణంలో బక్రీద్ పండుగను సంతోషంగా జరుపుకోవాల్సిందిగా మడకశిర అర్బన్ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.ఇదే నెల 27న బుధవారం జరిగే బక్రీద్ పండుగలో భాగంగా మడకశిర పట్టణంలోని అర్బన్ పోలీసు స్టేషన్ లో శనివారం హిందూ ముస్లీమ్ సోదరులతో,మత పెద్దలతో అయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా సీఐ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పండుగలు, ప్రార్ధనలు,ఊరేగింపులు సందర్బంగా పరస్పర సహకారం,సా మరష్య భావనతో ప్రతి ఒక్కరు వ్యవహారించాలన్నారు. ఎటువంటి అపోహాలు,వదంతులు,లేదా వివాదస్పద తదితర అంశాలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. పండుగా రోజున ప్రతి ఒక్కరు పాటించాల్సిన ప్రభుత్వ నిబంధనలను తుచా తప్పకుండ పాటిస్తూ పండుగా పర్వదినంను భక్తి శ్రద్దలతో ప్రశాంత వాతావరణంలో సంతోషల నడుమ జరుపుకోవాల్సిందిగా సీఐ పలు సూచనలు,సలహాలు నిచ్చారు. సంవత్సరానికి ఒక సారి వచ్చే పండుగలను వారి వారి సంప్రదాయాలు నడుమ నిబంధనలకు కట్టుబడి కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా పండుగను జరుపు కోవాల్సిందిగా సీఐ కోరారు. ప్రశాంతతకు మారు పేరైనా మడకశిరలో హిందూ,ముస్లీమ్ సోదరులు కలసిమెలసి సోదర భావంతో బక్రీద్ పండుగను జరుపు కోవాల్సిందిగా అర్బన్ సీఐ సుబ్రహ్మణ్యం కోరారు.ఈ సమావేశంలో ఎస్ఐ లావణ్య, హిందూ, ముస్లీమ్ మత పెద్దలు,సోదరులు పాల్గొన్నారు.



## వారం రోజులుగా కరెంట్ లేదని కొప్పలకొండ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన చేసిన కొత్త పల్లి గ్రామస్తులు

**పట్టించుకొని విద్యుత్ అధికారులు సిబ్బంది..**



**గార్లదిన్నె మే 23 మనంన్యూస్ :** మండల పరిధిలోని పెనకచర్ల కొత్తపల్లి గ్రామంలో వారం రోజులు గా కరెంట్ లేదు. అధికారులు పట్టించు కోవడం లేదు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్. లైన్ మెన్, ఎఈ కీ ఫోన్ చేస్తే ఎత్తడం లేదని వారు పోయారు. ఎవరూ స్పందించి సమస్య పరిష్కారం చూపడం లేదని గ్రామస్తులు తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి కొప్పలకొండ వద్ద ఉన్న సబ్టేషన్ లో వారు కొత్తపల్లి లో వారం రోజులు గా ఇదే పరిస్థితి అనిలైన్ మెన్ ఏ ఈ ఎవరూ తమదగ్గర కు రాలేదని వాపోయారు. సర్వం కరెంట్ తోనేనని పని కూలి పనులు చేసుకుని జీవించే తమకు ఇంటికి చేరే సరికి సేద తీరే పరిస్థితి లేదని గగ్గోలు పెట్టారు. దీనిపై వివరాలు సేకరించే ప్రయత్నం చేసినా విద్యుత్ అధికారులు, సిబ్బంది ఫోన్లు తీయ్యలేదు.



## ఆలదపల్లి శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**– వైసిపి ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం**

**అమరాపురం,మే 23,మనంన్యూస్:** అమరాపురం మండలం,ఆలదపల్లి గ్రామ పొలిమేరలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఉదయం స్వామి వారికి వివిధ అభిషేక ములు,పంచామృతభిషేకం జరిపి ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతినిచ్చి భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు.అధిక జేష్ఠ మాసం సందర్బంగా స్వామి వారికి ప్రత్యేక పూజలతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,అభిమానులు, అలదపల్లి గ్రామ ప్రజలతో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు భక్తులు పాల్గొన్నారు.





# మనం ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి వారసులం

○ విద్యతోనే వాల్మీకుల ఉన్నత భవిష్యత్తు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ○ ఘనంగా వాల్మీకి విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రదానం ○ ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఇతర నాయకులు









ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆకాంక్షించారు. శనివారం అనంతపురం నగరంలోని శ్రీ మహర్షి వాల్మీకి భవన్ లో 'వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం' అధ్యక్షుడు ఆర్.సి.అక్కులప్ప అధ్యక్షతన పదవ తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన 620విద్యార్థిని విద్యార్థులకు ఘనంగా ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ మంగమ్మ, జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ బోయగిరిజమ్మ, మాజీ డిఎఫ్ఓ ఆదినారాయణ, గ్రేహౌండ్స్ ఎస్.పి. మహేష్, ఏ డి సి సి బ్యాంక్ మాజీ ఛైర్మన్ వీర, గుంతకల్లు టిడిపి ఇన్ఛార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, కుంటిమద్ది రంగయ్య, అపెక్స్ తిరుపాలు, అమరావతి హాస్పిటల్ ముత్యాలప్ప తదితరులు హాజరయ్యారు. సందర్భంగా కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ మనమందరం ఆదికవి వాల్మీకి మహర్షి వారసులమని, ఆయన వారసులగా మనందరం చదువులోను, విజ్ఞానంలోను ముందుండాలని, మన జాతి పిల్లలు బాగా చదివి ముందుకెళుతున్నప్పుడు ఈర్శ్య, ద్వేషాలను పక్కనపెట్టి మనందరం వారికి సహకరించి మరింత ప్రోత్సహించాలని, వాల్మీకి సమాజం విద్యా పరంగా ఎదిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఒక ఉన్నతమైన ఉద్యోగ స్థానంలో నిలబడినప్పుడే సమాజానికి, తోటి వారికి మరింత సేవలందించే భాగ్యం కలుగుతుందని పేర్కొన్నారు.వాల్మీకి సామాజిక వర్గం ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావడానికి విద్యను ఒక శక్తివంతమైన ఆయుధంగా మలచుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు.వాల్మీకి యువత కేవలం ఉద్యోగం అడిగే స్థాయి నుంచి ఇతరులకు ఉద్యోగం ఇచ్చే స్థాయికి ఎదగాలని, అందుకోసం ఉన్నత ఆశయాలతో ముందడుగు వేయాలన్నారు.కేవలం ప్రాథమిక విద్యకే పరిమితం



కాకుండా, మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక, ఉన్నత విద్యపై యువత ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. జడ్పీ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని వాల్మీకి విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్య అందేలా సమాజంలోని విద్యావంతులు, ఉద్యోగులు తమ వంతు







సహకారం అందించాలని కోరారు.పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేందుకు విద్యార్థులు కష్టపడే తత్వంతో పాటు, ప్రభుత్వాలు కల్పిస్తున్న విద్యా, ఉద్యోగ పథకాలను, స్కాలర్‌షిప్‌లను వాల్మీకి యువత సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో వెనుకబడిన కుటుంబాల పిల్లలను ఉన్నత చదువులు చదివించేందుకు తల్లిదండ్రులు ఎంతైనా శ్రమించాలని, అదే వారికి ఇచ్చే నిజమైన ఆస్తి అని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ మంగమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు వివిధ వ్యాపార, పారిశ్రామిక రంగాల్లోనూ వాల్మీకులు రాణించి, ఆర్థిక స్వాలంబన సాధించాలన్నారు.సామాజికంగా వాల్మీక సమాజం మరింత సంఘటితం కావాలని, యువతలో నాయకత్వ లక్షణాలు పెరిగినప్పుడే రాజకీయంగానూ సముచిత





స్థానం దక్కుతుందని వివరించారు.సివిల్ సర్వీసెస్, రీసెర్చ్‌వంటిఉన్నత రంగాల్లో వాల్మీకి విద్యార్థులు మెరుగైన ర్యాంకులు సాధించేలా ప్రత్యేక శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.కష్టపడి చదివి ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తూ, రాబోయే రోజుల్లో వారు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి వాల్మీక సమాజ కీర్తిని దశదిశలా చాటాలని వక్తలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిద్దార్థ ఆసుపత్రి డాక్టర్ శంకరనారాయణ, వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘంప్రధాన కార్యదర్శి ఎ. చైతన్యకుమార్, ట్రెజరర్ జి. పవన్ కుమార్, డాక్టర్ నివేదిత, సాకే నరేష్, పెద్ద ఎత్తున ఉద్యోగులు, 3వేలు మంది వాల్మీకులు పాల్గొన్నారు.









# మేకతోలు కప్పుకున్న తోడేలు కూడా నీలా మాట్లాడదేమో ప్రకాష్ రెడ్డి..

టీఎనఎసఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశురామ్.. పరిటాల కుటుంబంపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు

**అనంతపురం, మే 23 మనంన్యూస్ :** వైసీపీని అడ్డంపెట్టుకొని రాజకీయ లబ్ది కోసం కులాలు మధ్య గ్రామాల్లో గొడవలు పెడుతున్నావు కాబట్టే.. నీకు గన్ మేన్ తొలగించారని, ప్రకాష్ రెడ్డి నీలాంటి వాడిని జిల్లా నుంచి బహిష్కరించాలని, అప్పుడే గ్రామాలు బాగుపడటమే కాకుండా అభివృద్ధి చెందుతాయని టీఎనఎసఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరశురామ్ పేర్కొన్నారు. నాడు రాప్తాడు నియోజకవర్గం దోపిడీ చేసి నేడు నాటకాలు ఆడుతున్నావా ప్రకాష్ రెడ్డి.. పేరూరు డ్యాంకు శ్యాస్వత సాగునీరు రాకుండా పనులు రద్దు చేసి రైతులకు అన్యాయం చేసింది నీవు కాదా ప్రకాష్ రెడ్డి అని ప్రశ్నించారు. పాపంపేట పాపంలో చీకటి ఒప్పందం చేసుకొని 2024 ఎన్నికల్లో వైసీపీ అధికారం వస్తుందని, తాను మరొకసారి ఎమ్మెల్యే అయిన వెంటనే పాపంపేట భూములు మీకిప్పిస్తానని, దాంట్లో 40శాతం వాటా కావాలని మీ అన్న రాజారెడ్డి, నీ బావమరిది బాబు రెడ్డిని పంపి ఒప్పందం చేసుకోలేదా ప్రకాష్ రెడ్డి అని ప్రశ్నించారు. హత్య రాజకీయాలు, దోపిడీ రాజకీయాలు కేరాఫ్ తోపుదుర్తి సోదరులు అనేది జిల్లా ప్రజలకు తెలుసన్నారు. జూబ్లీహిల్స్ కారు బాంబు కేసులో 26 మంది చనిపోయిన కేసులో నీవు, మీ సోదరులు ముద్దాయిలు అని, మీ అన్న స్థలం కేసులో మర్డర్ కేసు కూడా ఉందని, మరొక అన్న బాంబులు కేసులో ముద్దాయి అని, ఇవన్నీ కూడా ప్రజలు మరువలేదు ప్రకాష్ రెడ్డి అన్నారు. అభివృద్ధి చేతకాని ఓ దద్దమ్మ.. పరిటాల కుటుంబంపై నిందలు వేస్తే ఊరుకునేది లేదన్నారు. ఇప్పటికే నిన్ను 3సార్లు ఓడించారన్నది గుర్తు చేసుకోవాలన్నారు. హంద్రీనీవా కాలువ గురించి మాట్లాడే హక్కు అరహత నీకు లేదన్నారు. పనులు అడపా దడపా పనులు ప్రారంభించి ముందస్తు బిల్లులు చేసుకొని పనులు పెండింగ్‌లో పెడితే పరిటాల సునీతమ్మ సారథ్యంలో హంద్రీనీవా పనులు పూర్తి చేసి కాలువలకు సాగునీరు అందించిన ఘనత పరిటాల కుటుంబానికే దక్కుతుందన్నారు. కాలువతో పాటు రాప్తాడు నియోజకవర్గంలో ఉన్న ప్రతి చెరువుకు సాగునీరు, తాగునీరు కోసం వాటర్ ప్లాంట్స్ తెచ్చి ప్రజల గుండెల్లో ఆనందం చూసిన ఘనత పరిటాల సునీతమ్మది అని గుర్తుంచుకోవాలన్నారు. 2019 నుంచి 2024 వరకు వైసీపీ ప్రభుత్వంను అడ్డం పెట్టుకొని ఇసుక, ఎర్రమట్టి దోపిడి చేసి కోట్ల రూపాయలు దండుకున్న నీవా.. అవినీతి గురించి మాట్లాడేది అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే పదవి అడ్డు పెట్టుకుని అమ్మ డెయిరీ పేరుతో డ్వాక్రా మహిళలతో కోట్ల రూపాయలు వసూళ్లు.. రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులతో కోట్ల రూపాయలు దోపిడీ.. భూ దందాలు.. బిల్డింగ్ బిల్డర్స్‌తో వసూళ్లు ఉపాధి హామీ కూలీలతో వసూళ్లు.. టమోట మండిలో వసూళ్లు.. రాక్రీట్ సంస్థ పేరుతో నాణ్యత లేని ఇల్లు కట్టి వందల కోట్ల రూపాయలు పేదల సొమ్ము దోపిడీ.. ముడుపులు కోసం జాకీ పరిశ్రమను కూడా



తరిమికొట్టి ఏకంగా దొంగలు ముఠాగా తయారై వందల కోట్ల రూపాయలు నీవు, నీ సోదరులు దోచుకున్నది వాస్తవంకాదా ప్రకాష్ రెడ్డి ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లో పరిటాల సునీతమ్మ ఎమ్మెల్యే అయిన వెంటనే రాప్తాడు నియోజకవర్గంలోఅభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించిన కుటుంబం పరిటాల కుటుంబానిదన్నారు. పరిటాల సునీతమ్మ వేసిన రోడ్డుపై నడుస్తూ పరిటాల కుటుంబంపై తప్పుడు నిందలు వేస్తున్నావు ప్రకాష్ రెడ్డి.. త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకుంటావని పేర్కొన్నారు.

# నెల రోజుల యాక్షన్ ప్లాన్‌తో నగరాన్ని పరిశుభ్రంగా మారుస్తాం

■ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వెల్లడి ■ పక్కా ప్రణాళికతో చెత్త సేకరణ, పరిశుభ్రతా చర్యలు
■ ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్ ■ ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే, కలెక్టర్ విజ్ఞప్తి



**అనంతపురం, కలెక్టరేట్ మే 23 మనం న్యూస్ :** నెల రోజుల యాక్షన్ ప్లాన్ తో అనంతపురం నగరాన్ని పరిశుభ్రంగా మార్చబోతున్నామని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలో శనివారం ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నగరంలోని సూర్య నగర్ రోడ్డు, ఐదవ సర్కిల్ మస్టర్ పాయింట్, గుత్తి రోడ్డు బస్ స్టాప్ వద్ద ఈ కార్యక్రమం ప్రారంభమైంది. బహిరంగ మూత్ర విసర్జన ప్రాంతాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి, కలెక్టర్ ఆనంద్ స్వయంగా పరిశుభ్రతా చర్యలు చేపట్టారు. అనంతరం నగరంలో పరిశుభ్రతా చర్యలపై చేపట్టిన యాక్షన్ ప్లాన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. 30 రోజుల పాటు, 4 వారాల ప్రత్యేక ప్రణాళికతో రోడ్లు, డ్రైన్లు, మార్కెట్లను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక యాక్షన్ ప్లాన్ చేపట్టారని.. ఇక నుంచి ఏ ప్రాంతంలో ఎన్ని గంటలకు, ఎవరు చెత్త తీసుకెళ్లేందుకు వస్తారన్న వివరాలు ప్రజలకు ముందే చెబుతామన్నారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించి..ఆ సమయంలోనే చెత్త అందించేలా ప్రణాళిక చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ సిబ్బందితో పాటు స్థానిక నాయకులు కూడా పాల్గొంటారన్నారు. ఎవరు ఎక్కడ ఏం చేస్తున్నారన్నది సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఉంటుందన్నారు. గత ప్రభు త్వంలో ఎప్పుడూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శించారు. ఏ రోజు కూడా నగరంలో పరిశుభ్రతా చర్యలు చేపట్ట లేదన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రత్యేక అధికారిగా వచ్చిన మూడు నెలల్లో నగరంలో చాలా మార్పు కనిపిస్తోందన్నారు. రానున్న నెల రోజుల యాక్షన్ ప్లాన్‌తో నగరంలో మరింత మార్పు చూస్తారని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా నగర పరిశుభ్రత విషయంలో కొంత వరకు మార్పు వచ్చిందని.. అయితే పూర్తి స్థాయిలో నగరాన్ని శుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక ప్రణాళిక చేసినట్టు చెప్పారు. జిల్లాలో అన్ని మున్సిపాల్టీల్లో దీనిని అమలు చేయబోతున్నామన్నారు. ప్రతి కాలనీకి ఏ సమయానికి చెత్త సేకరణ జరుగుతుందన్నది ముందే చెబుతామన్నారు. చెత్త సేకరణకు వచ్చే సిబ్బంది పేరు, సచివాలయ సెక్రటరీ, శానిటరీ ఇన్స్పెక్టర్ వివరాలు కూడా ఉండే విధంగా బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. జీఐఎస్ మ్యాప్ లు ఏర్పాటు చేయడంతో పాటు కంట్రోల్ రూం కూడా పని చేస్తుందన్నారు. చెత్తతరలించేవాహనంవచ్చిన సమయం లోనే వారికి చెత్త ఇచ్చేలా ప్రజలు సహకరించాలన్నారు. ఎవరైనా చెత్త సేకరణకు రాకపోతే.. సెక్రటరీ లేదా శానిటరీ ఇన్స్పెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. వారు కూడా స్పందించకపోతే కంట్రోల్ రూంకి ఫిర్యాదు చేయాలన్నారు. ఏదైనా ప్రజలు సహకరిస్తేనే నగరంలో పరిశుభ్రత సాధ్యమవుతుం దన్నారు. ఓవైపు పరిశుభ్రతా చర్యలు చేపట్టడంతో పాటు ప్లాస్టిక్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలుకొనసాగుతాయనిస్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ కుమార్, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్ తో పాటు ఆశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు

## ఏపీ ఫిలిం అండ్ థియేటర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా సానే వెంకటకృష్ణారెడ్డి



**బత్తలపల్లి, మే 24 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర &నాటక ప్రదర్శన అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా సానే వెంకటకృష్ణారెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఏపీ ప్రభుత్వం ఇటీవల చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు 11మంది సభ్యులను కూడా ఎంపిక చేసింది అందులో అనంతపురం పట్టణంలో ప్రముఖ థియేటర్లుగా ఉన్న గంగా, గౌరీ థియేటర్ల యజమాని సానే వెంకటకృష్ణారెడ్డిని ఆ కమిటీలో డైరెక్టర్‌గా నియమించడంతో ముఖ్య మంత్రి చంద్రబాబు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్‌కు, నందమూరి బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈయన స్వస్థలం శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం తంబాపురం గ్రామం కావడంతో గ్రామస్తులుసంబరాలు చేసు కున్నారు. ఏపీలో చలనచిత్రం, టెలివిజన్ నాటక ప్రదర్శనకుఅభివృద్ధికి,సంస్కృతివైభవానికి నావంతుకృషిచేస్తానన్నారు. విజయవాడలోఆదివారం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉండడంతో అక్కడికి వెళ్లారు.

## వార్డుల విభజన హద్దుల డ్రాఫ్ట్ బోర్డులు ఏర్పాటు చెయ్యండి

**రాయదుర్గం మే 23 మనంన్యూస్ :** పట్టణం లో వార్డుల విభజన కారణంగా వార్డు హద్దులు తెలియక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కావున హద్దుల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని మండల తహసీల్దార్ కు ఆప్ కన్వీనర్ వెంకటరమణ (బాబు) వినతిపత్రం అందజేసినట్టు ఆయన తెలిపారు.కావున ఓటర్ల నమోదు అధికారి 148 రాయదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం లో గజిబిజి లేకుండా చూడాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం పురపాలక సంఘంలో వార్డు విభజన ఆశాస్త్రీయంగా ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు వార్డుల సంఖ్య 32 నుండి 40 గా పెంచుతూ విభజన చేసి ఒక్కో వార్డులో 1340 ఉండేలా రూపొందించారు కాగా వార్డుల విభజన గజిబిజిగా ఉండడంతో ఏ వార్డు ఎక్కడ నుండి ఎక్కడికో తన ఓటు ఏ వార్డులకు వెళ్లిందో తెలియక ఓటర్లు తికమక పడుతున్నారు.వార్డుల హద్దులు తెలిసేలా డ్రాఫ్ట్ నోటీసు బోర్డులో ఉంచకుండా కేవలం హద్దులు రాసి నోటీసు ల్లో ఉంచారు దీంతో నోటీసు బోర్డులు ఉన్న సమాచారం అర్థం కావడం లేదు వార్డుల హద్దులు తెలియజేసేలా పత్రికల్లో ప్రచురించవలసి ఉండగా అందుకు విరుద్ధంగా అసంపూర్తి సమాచారంతో విభజన డ్రాఫ్ట్ బోర్డులో ఉంచారు.వార్డుల సమాచారం కేవలం నోటీసు బోర్డులో మాత్రమే ఉంచి పూర్తి వివరాలు లేకుండా విభజన పై అభ్యంతరాలు ఉంటే ఈనెల 24 లోపు లిఖితపూర్వకంగా తెలియజేయాలనివిజ్ఞప్తి చేసినట్టు తెలిపారు.పోలింగ్ బూతు ల్లో ఉన్న ఓటు దూరంగా ఉన్న మరో బూతు ల్లో చేర్చడం పలు ఓటర్లు అభ్యంతరం గతంలో చేశారని పట్టణం లో ప్రధానంగా లక్ష్మీ బజార్ పెట్రోల్ బంకు ,వినాయక సర్కిల్ , ఎన్ టి ఆర్ సర్కిల్ ,శాంతి నగర్ ,విశ్రాంతి భవనం దగ్గర వార్డుల హద్దులు తెలియ చేసేలా నోటీస్ బోర్డులు బ్యానర్లు ఏర్పాటు చేయాలి , పట్టణం లో పదో వార్డు చౌడమ్మ గుడి ముందు రా ఉండే ఓట్లు ఒక లైను 11వ వార్డులోకి విలయని అవి 224 చేర్పించాలి ఇప్పుడైనా మరోసారి రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి అభిప్రాయాలు సూచనలు తీసుకుని పట్టణంలోని వార్డుల విభజన జరిగేటట్లు చూడాలని కోరినట్టు తెలిపారు.

## చిగతూర్పిలో పడకేసిన పారిశుధ్యం.. పట్టించుకోని అధికారులు..

**గుడిబండ మే 22 మనంన్యూస్ :** మండల పరిధిలోని చిగతూ ర్పి గ్రామంలో గత నెలరోజులుగాగుడిబండ అమరాపురం వెళ్లే ప్రధాన రహదారే పక్కనే నెలల తరబడి చెత్తాచెదారం కురుకుపోయి అపరిశుభ్రత నెలకొని అందులో విషపురుగుల లాంటివి చేరుకుని సంచరిస్తున్న సంబంధిత అధికారులు దానినిపట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఇదేగాక ఆ గ్రామంలోని ఎస్సీ కాలనీలోకూడా చెత్తాచెదారం కూరుకుపోయి నెలల తరబడి అపరిశుభ్రత నెలకొనడంతో అది బాగా కుళ్ళి అందులో దోమల సంచారం విపరీతంగా పెరిగి కాలనీవాసులు రోగాల బారిన పడి తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కోవాల్సి వస్తుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రతి పంచాయతీకి స్పెషల్ ఆఫీసర్లను నియమించి గ్రామాలను శుభ్రపరచడమే గాక త్రాగునీటి సమస్య వీధిలైట్ల తదితరలాంటి మౌలిక సదుపా యాలు కల్పించడానికి వాటి బాధ్యతను అధికా రులకు అప్పగించగా వారు గ్రామాల వైపు కూడా కన్నెత్తి చూడటం లేదని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పంచాయతీలకు నియ మించిన అధికారులు ఎప్పుడు వస్తారో ఎక్కడికి పోతారో తెలియని పరిస్థితి నెలకొందని గ్రామాల్లో కనీస సదుపాయాలు కల్పించడంలో కూడా అధికారులు పూర్తిగా విఫలమయ్యారనిఆ గ్రామానికి చెందిన పలువురు మహిళలు ప్రజలు వాపోతు న్నారు. సర్పంచుల పాలనలోనిగ్రామాల్లోపరిశుభ్రంగాఉం డేదని ప్రస్తుతం ఈ వ్యవస్థను అధికా రులకు అప్పగించడంతో వారు గ్రామాల్లో సక్రమంగా మౌలిక సదుపాయాలు కల్పించకపోవ డంతో వారి పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించిచిగ తూర్పిగ్రామంలో నెలకొన్న అపరిశుభ్రతను శుభ్రం చేయించిగ్రామ ప్రజలకు ఎలాంటి వ్యాధులుసోక కుండా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.



## చెత్తకు చెక్...పచ్చదనానికి గ్రీన్ సిగ్నల్..

-క్లీన్ స్వీప్‌కు కలెక్టర్ శ్యాంప్రసాద్ శ్రీకారం - నాలుగు వారాల ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌కు శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్
- ఆపరేషన్ క్లీన్ స్వీప్‌తో పుట్టపర్తిలో పారిశుద్ధ్య విప్లవం..స్వచ్ఛ పుట్టపర్తి కోసం కలెక్టర్ స్వయంగా రంగంలోకి




**పుట్టపర్తి, మే 23 మనంన్యూస్ :** స్వచ్ఛత, పచ్చదనం, శాశ్వత పారిశుద్ధ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి మున్సిపాలిటీలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్ ఘనంగా ప్రారంభించారు. శనివారం గణేష్ సర్కిల్ నుంచి ఎయిర్‌పోర్ట్ రోడ్ వరకు నిర్వహించిన ప్రత్యేకశుభ్రతకార్యక్రమంలో అధికారులు, మహిళా సంఘాలు,మున్సిపల్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన పుట్టపర్తి నిర్మాణమే లక్ష్యమని పేర్కొన్నారు. పారిశుద్ధ్యం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే శాశ్వత ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పట్టణంలో చెత్త సేకరణ, శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ, డ్రైనేజీల శుభ్రత, రోడ్ల పరిశుభ్రత, పచ్చదనం పెంపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య మౌలిక వసతులను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలుకూడానిర్వహించనున్నట్లు చెప్పారు. మే 23 నుంచి జూన్ 19 వరకు నాలుగు వారాల పాటు ఈ ప్రత్యేక డ్రైవ్ కొనసాగనుందని అధికారులు వెల్లడించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ప్రతిరోజూ ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టి చెత్త పేరుకుపోయే ప్రాంతాలను పూర్తిగా శుభ్రం చేయ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తిఆర్డీఓ, మున్సిపల్ ప్రత్యేక అధికారి సువర్ణ, మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు, డీఈఓ క్రిస్టప్ప, మెప్మా మహిళా సంఘాల సభ్యులు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా “ది అనంతపురం నైట్స్” చిత్ర పోస్టర్ ఆవిష్కరణ

**- పోస్టర్ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్, జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్**



**గోరంట్ల మే 23 మనం న్యూస్:** జి ఎం ఎస్ గ్యాలరీ ఫిల్మ్స్ బ్యానర్‌పై అనంతపురం జిల్లాకు చెందిన ప్రతిభావంతులతో తెరకెక్కుతున్న వైవిధ్యభరిత చిత్రం “ది అనంతపురం నైట్స్”. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మరియు బీజేపీ జిల్లా అధ్యక్షులు జిఎం . శేఖర్ శనివారం పెనుగొండ పట్టణంలో సాయి గీత ఫంక్షన్ హాల్లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలోనే పుట్టి పెరిగిన స్థానిక కళాకారులు, సాంకేతిక నిపుణులతో ఈ సినిమా రూపకల్పన చేయడం అభినందనీయమన్నారు. జిల్లాలో ఎంతో మంది ప్రతిభావంతులు ఉన్నారని, ఇలాంటి ప్రయత్నాలు వారికి మంచి గుర్తింపు తెస్తాయని చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. జిఎం శేఖర్ మాట్లాడుతూ, సినిమా ఘన విజయం సాధించి, స్థానిక టాలెంట్‌కు పెద్ద ప్లాట్‌ఫామ్‌గా నిలవాలని ఆకాంక్షించారు. ఈ చిత్రంలో నటించిన నటీనటులు మరియు సాంకేతిక విభాగంలో పనిచేసిన ప్రతి ఒక్కరూ అనంతపురం జిల్లా వాసులే కావడం ఈ సినిమా యొక్క అతిపెద్ద విశేషం. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో చిత్ర నిర్మాత జిఎం . సురేష్, దర్శకుడు బాషా, చిత్ర యూనిట్ సభ్యులు, నటీనటులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ది అనంతపూర్ నైట్స్ సినిమా పోస్టర్ను ఆవిష్కరించిన మంత్రి సవితమ్మ



**గోరంట్ల మే 23 మనంన్యూస్:** ‘జి.ఎమ్.ఎస గ్యాలరీ ఫిలిమ్స్’ బ్యానర్‌పై రూపొందుతున్న “ది అనంతపూర్ నైట్” అనే కొత్త సినిమా పోస్టర్ రాష్ట్ర మంత్రి సవితమ్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ , ఒకప్పుడు కరువు ప్రాంతంగా భావించిన రాయలసీమ.. ఇప్పుడు పరిశ్రమలు, ప్రాజెక్టులతో పాటు ఫిలిం ఇండస్ట్రీ పరంగా కూడా అభివృద్ధి చెందుతుండటం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ సినిమా ప్రత్యేకత: ఈ చిత్రంలో నటించే కళాకారులందరూ ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందినవారే కావడం విశేషమని,సినిమా రంగంలోకి కొత్త ప్రొడ్యూసర్‌గా అడుగుపెడుతున్న జిఎం శేఖర్ ను , స్థానిక టాలెంట్‌ను ప్రోత్సహిస్తున్నందుకు మంత్రి సవితమ్మ ప్రత్యేకంగా అభినందించారు. చిత్ర యూనిట్‌కు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇస్తూ, సినిమా విజయం సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## బండమీద పల్లి లో గ్రామసభ... సర్కిల్ ఇన్స్పెక్టర్ కౌలుట్లయ్య

**శిగనమల మే 23 మనం న్యూస్ :** సీఐ కౌలుట్యయ్య ఆధ్వర్యంలో బండమీదపల్లి గ్రామంలో గ్రామసభ జరిగింది. జిల్లా ఎస్పీ ఆదేశాలతో గ్రామసభ... మహిళల భద్రతపై అవగాహన గంజాయి కట్టడి, సైబర్ నేరాల నియంత్రణ, తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన శింగనమల మండలం చక్రాయిపేట పంచాయితీలోని సీ.బండమీదపల్లి గ్రామంలో అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఖూా ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలో గ్రామ సభ నిర్వహించినట్లు శింగనమల సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు.ఈ సందర్భంగా సీఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల భద్రతపై అవగాహన చేశామని తెలిపారు. ముఖ్యంగా స్త్రీరక్ష పోర్టల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శక్తి యాప్, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన చేశారు. ఆపదలో ఉన్న మహిళల భద్రత/ రక్షణ కోసం ప్రభుత్వం ఈ యాప్ ను రూపొందించిందని, మహిళలు తమ సెల్ ఫోన్లలో యాప్ డౌన్లోడ్ చేసుకుని ఎలా రక్షణ పొందవచ్చో తెలియజేశారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కకుండా పలు సైబర్ మోసాలపై అప్రమత్తం చేశారు. అంతేకాకుండా... నేరాల జోలికెళ్లరాదని... అక్రమ మద్యం, మట్కా, పేకాట, గుట్కా, తదితర చట్టవ్యతిరేక కార్యపాల జోలికెళ్లొద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, సైబర్ నేరాలు, గంజాయి అనర్థాలపై చైతన్యం చేశారు.ఫ్యాక్షన్ జోలికి కూడా వెళ్ళి నష్టపోకూడదని తెలియజేశారు.గ్రామాలలో ప్రశాంతంగా జీవించాలని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కష్టపడే చేతులకు విజయం ఎప్పుడు దూరం కాదు

**-జాతీయస్థాయిలో ప్రతిభ కనబర్చిన ఆటగాళ్ళకు ఎమ్మెల్యే సన్మానం**



**కదిరి, మే23 మనంన్యూస్:** జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి, తమ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో మన కదిరి ప్రాంతానికి, మన రాష్ట్రానికి, మన దేశానికే గౌరవం తీసుకొచ్చిన జూనియర్ క్రీడాకారులను కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ శనివారం సన్మానించారు. అంతే కాకుండా ముగ్గురు క్రీడాకారులకు ఒక్కొక్కరికి ఎమ్మెల్యే గారు తన స్వంత నిధులతో 50వేల రూపాయలు విలువ చేసే కిట్ ను అందజేశారు. సిఆర్ సి సభ్యులు కదిరి డియస్పీ , ఆర్డివో పాల్గొన్నారు. క్రీడలు అనేవి కేవలం గెలుపోటములకే పరిమితం కావు. అవి మనిషిలో ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, క్రమశిక్షణను, జట్టు భావనను పెంపొందిస్తాయి. ప్రతి విజయానికి వెనుక ఎన్నో గంటల సాధన, ఎన్నో త్యాగాలు, ఎన్నో కష్టాలు దాగి ఉంటాయి. ఆ కష్టాన్ని జయించి జాతీయ స్థాయిలో నిలవడం చిన్న విషయం కాదన్నారు.

మన క్రీడాకారులు సాధించిన విజయాలు మరెందరో పిల్లలకు , యువతకు స్ఫూర్తిదాయకం. మీ పట్టుదల, మీ కృషి చూసి ఇంకా ఎంతో మంది పిల్లలు క్రీడల వైపు అడుగులు వేస్తారని తాను




నమ్ముతున్నానని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు కిట్ బ్యాగులను బహుకరించడం కేవలం ఒక బహుమతి మాత్రమే కాదు ,ఇది మీ ప్రతిభకు గుర్తింపు, మీ భవిష్యత్ ప్రయాణానికి ప్రోత్సాహం, ఇంకా మరిన్ని విజయాలను సాధించాలనే ఆశీస్సుల ప్రతీక. జాతీయ స్థాయిని దాటి అంతర్జాతీయ స్థాయిలో కూడా భారతదేశ జెండాను ఎగురవేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని కందికుంట వెంకట ప్రసాద్ పిల్లలకు ఆశీర్వాదాలు అందించారు. మీ విజయ ప్రయాణంలో మీ కుటుంబ సభ్యులు, సిఆర్ సి సభ్యులు అందించిన సహకారం కూడా ఎంతో గొప్పదని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని అందుకు తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తానని క్రీడాకారులకు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. “కష్టపడే చేతులకు విజయం ఎప్పుడూ దూరం కాదు” అనే మాటను గుర్తుచేసుకుంటూ, మన క్రీడాకారులు మరెన్నో విజయాలను సాధించాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి శివన్నారాయణ స్వామి, ఆర్డీవో వివిఎస్ శర్మ, వాల్మీకి పాఠశాల అధినేత పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బద్దేనాయక్ సేవా దృక్పథం ఎందరికో ఆదర్శం

**-మానవ సేవయే మాధవ సేవకు ప్రతిరూపం**
**-ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్, చైర్మన్, బద్దే నాయక్ కు**
**-జీ తెలుగు న్యూస్ హెల్త్‌కేర్ అవార్డు ప్రదానం.**
**-ఆరోగ్యమే మహాభాగ్యం.. -అంతకంటే గొప్ప భాగ్యం రోగగ్రస్తుల సేవలో ఆ ట్రస్ట్ భాగస్వామ్యం కావడం**
**-ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బద్దే నాయక్ సేవా కార్యక్రమాలపై**
**-కేంద్ర మంత్రులు,తెలంగాణ గవర్నర్ ప్రశంశలు**

**కుందుర్పి మే 19 మనంన్యూస్ :** అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్టు చైర్మన్,యం, బద్దేనాయక్ నేతృత్వంలో అనేక వందల వేల మందికి మానవ సేవే మాధవ సేవకు ప్రతి రూపం గా నిలిచి, వైద్య విద్యాపరంగా సేవలును చేరవేయడం ఆయన సేవా దృక్పథం ఎందరికో ఆదర్శంగా నిలిచారని, కేంద్ర మంత్రులు, గవర్నర్ సేవలును ప్రశంసించారు. ఈ నేపథ్యంలో వైద్య-ఆరోగ్య రంగంలో విశేష సేవలు అందిస్తూ, సమాజ శ్రేయస్సే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఉత్తమ వైద్యులను, స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించేందుకు జాతీయ ప్రముఖ మీడియా సంస్థ జీ తెలుగు న్యూస్ ప్రతిష్టాత్మక అవార్డుల వేడుకను నిర్వహించింది. 2025-2026 సంవత్సరానికి ఆరోగ్య రంగంలో అద్భుతమైన సేవలందించిన పలువురు ప్రముఖులకు ఈ వేడుకలో పురస్కారాలను అందజేశారు.

?ఈ కార్యక్రమంలో భాగంగా, క్షయ ,టి.బి వ్యాధిగ్రస్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం, వారి పునరావాసం కోసం నిరంతరం శ్రమిస్తూ, తమ ఉదారతను చాటుకుంటున్న ‘ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్’ ప్రతిష్టాత్మక అవార్డును దక్కించుకుంది. కేంద్ర మంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ , సమాజంలో వెనుకబడిన వారి కన్నీరు తుడవడమే నిజమైన దేశభక్తి. ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి , జి. కిషన్ రెడ్డి చేతుల మీదుగా శనివారం ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలకు తోడుగా ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ వంటి స్వచ్ఛంద సంస్థలు ఆరోగ్య మే మహాభాగ్యం అనే నినాదంతో అంతకంటే గొప్ప భాగ్యం రోగగ్రస్థులు సేవలో ఆ ట్రస్ట్ బాగ స్వామ్యం అయి టి.బి వ్యాధిగ్రస్తుల కోసం చేస్తున్న సేవలు ఎంతో



అభినందనీయమని కొనియాడారు.

కేంద్ర మంత్రులును, గవర్నర్ ప్రత్యేక అభినందనలు. ఇన్ఫినిటీ చారిటబుల్ ?ట్రస్ట్ చైర్మన్, బద్దేనాయక్ సమాజంలో వెనుకబడిన, అనారోగ్యంతో బాధపడుతున్న వారి కోసం చూపిస్తున్న చొరవను తెలంగాణ గవర్నర్ , శివ ప్రతాప్ శుక్ల ప్రత్యేకంగా అభినందించారు. బద్దేనాయక్ వారి సేవా దృక్పథం ఎందరికో ఆదర్శమని గవర్నర్ కొనియాడారు. విచ్చేసిన ప్రముఖులు ముఖ్య అతిథులు వైభవంగా జరిగిన ఈ అవార్డుల ప్రధానోత్సవంలో రాజకీయ, వైద్య, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా విచ్చేశారు :

దామోదర రాజనర్సింహ తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల ,శాసనసభ్యులు, ప్రముఖ కంటి వైద్యులు, అద్లూరి ,లక్ష్మణ్ కుమార్, తెలంగాణ ప్రభుత్వ విప్, ధర్మపురి ,శాసనసభ్యులు, ప్రీతి రెడ్డి ,మల్లారెడ్డి విద్యాసంస్థల చైర్‌పర్సన్, సేవే పరమావధిగా ప్రార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేతులే మిన్న. అవార్డు గ్రహీత, బద్దేనాయక్ మాట్లాడుతూ జీ తెలుగు న్యూస్ వారు తమ సేవలను గుర్తించి ఈ అవార్డును అందించడం బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. టి.బి వ్యాధిగ్రస్తులకు నాణ్యమైన పోషకాహారం, వైద్య సహాయం అందిస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపడమే తమ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తరిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ?వైద్య రంగంలో మానవత్వంతో సేవలందిస్తున్న మహనీయులను గుర్తించి, గౌరవించిన జీ తెలుగు న్యూస్ యాజమాన్యాన్ని, నిర్వాహకులను పలువురు అభినందించారు.

- జిల్లా ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యం
- అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘా
- వాహన తనిఖీలు మరింత కట్టుదిట్టం చేయాలి
- జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్

# శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవు

**కదిరి రూరల్ మే 23 మనం న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో విఘాతం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని, జిల్లా ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యం అనిశ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తెలిపారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో కదిరి అర్బన్ సర్కిల్, నల్లచెరువు పోలీస్ స్టేషన్లలో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది నిర్వహించే నైట్ బీట్, పెట్రోలింగ్ విధులను స్వయంగా పరిశీలించి పోలీస్ సిబ్బందికి ప్రజల భద్రతపై పోలీసులు వ్యవహరించాల్సిన తీరుపై సిబ్బందికి సలహాలుసూచనలు తెలియజేసి వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీసులు పని చేయాలని, వాహన తనిఖీలు కట్టుదిట్టంగా పనిచేయాలని, ఆయన తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయడం, రాత్రివేళల్లో నేరాల నివారణకు ముందస్తు చర్యలను బలోపేతం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. అర్ధరాత్రి సమయంలో కదిరి అర్బన్ సర్కిల్ పోలీస్ స్టేషన్‌తో పాటు వలీసాబ్ రోడ్, నిజాం కాలనీ, కుటాగుళ్ల, కదిరి పట్టణంలోని ప్రధాన ప్రాంతాలు , నల్లచెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది హాజరు, బాధ్యతల నిర్వహణ, నైట్ బీట్ వ్యవస్థ పనితీరును జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. అనంతరం బీట్ పాయింట్లు, పెట్రోలింగ్



ప్రాంతాల్లో పర్యటించి భద్రతా చర్యలు, గస్తీ నిర్వహణపై సమీక్షించారు. జిల్లా హెడ్‌క్వార్టర్స్‌తో కమ్యూనికేషన్ వ్యవస్థ ఎలా కొనసాగుతుంది అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం, రాత్రి గస్తీ నిర్వహణ, అనుమానితుల కదలికలపై సమాచార సేకరణ వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందితో నేరుగా మాట్లాడిన ఎస్పీ ప్రజల భద్రత విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, రాత్రి సమయంలో మహిళలు, వృద్ధులు ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రధాన రహదారులు, వ్యాపార సముదాయాలు, బ్యాంకులు, ఏటీఎంలు, దేవాలయాలు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో బీట్ వ్యవస్థ సమర్థవంతంగా కొనసాగాలని ఆదేశించారు. ప్రతి ప్రాంతంలో నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రాత్రివేళల్లో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తుల వివరాలను నమోదు చేయడంతో పాటు అవసరమైతే వేలిముద్రలు సేకరించాలని సూచించారు. అక్రమ రవాణా, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాలు ఇతర అసాంఘిక చర్యలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని స్పష్టం చేశారు. వాహన తనిఖీలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, బీట్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.ప్రజల రక్షణ, నేరాల నివారణే పోలీస్ శాఖ ప్రధాన ధ్యేయం అని ఆయన తెలిపారు.రాత్రివేళల్లో భద్రతా చర్యలు మరింత బలోపేతంగా కొనసాగుతాయని తెలిపారు. అత్యవసరం ఉంటే తప్ప అనవసరంగా రాత్రివేళల్లో బయట సంచరించవద్దని ప్రజలకు సూచించారు. అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ తనిఖీలలో కదిరి డీఎస్పీ శివనారాయణ స్వామి, కదిరి అర్బన్ సీఐ నారాయణరెడ్డి, ఎస్సై బాబ్ జాన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అర్హత లేని ఆసుపత్రి పై చర్య తీసుకోవాలని మంత్రికి వినతి



**హిందూపురం (మనం న్యూస్) మే 23:** హిందూపురం పట్టణంలోని ఆర్సిజిటి రోడ్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అర్హత లేని కంటి వైద్య ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు వినతి పత్రం సమర్పించినట్లు హిందూపురం ప్రైవేట్ ఆసుపత్రుల అండ్ నర్సింగ్ హోమ్ ల అసోసియేషన్ సభ్యులు డాక్టర్ బి వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ధన్య గ్లోరీ కంటి ఆసుపత్రి అనే పేరుతో వైద్య సేవలు అందిస్తున్నారు. అయితే ఆ ఆసుపత్రిలో ఉన్న డాక్టర్లకు ఎలాంటి అర్హత సర్టిఫికెట్ లేకపోయినప్పటికీ డాక్టర్లుగా చలామణి అవుతూ అర్హత గల డాక్టర్లపై దౌర్జన్యాలు అరాచకాల సృష్టిస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఎలాంటి అర్హత లేని ఆసుపత్రి పై ఉన్నతాధికారులు గత కొన్ని నెలల క్రితం తనిఖీలు నిర్వహించడం జరిగిందని అయినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అన్నారు. ఆసుపత్రి తనిఖీ అనంతరం ధన్య గ్లోరీ కంటి వైద్య ఆసుపత్రిని దాన్ని ఇటీవల ధన్య గ్లోరీ మల్టీస్పెషల్టీ హాస్పిటల్ గా మార్చడం జరిగిందని పేర్కొన్నారు. ఎలాంటి అర్హత లేని వారితో వైద్యం చేయించుకున్న వారు అనారోగ్యం తో పాటు ఆర్థికంగా ఇబ్బందులు పడే అవకాశం ఉందని మంత్రికి సూచించినట్లు తెలిపారు. ఇప్పటికైనాఎలాంటి అర్హత లేని వైద్యులు అని చెప్పుకునే వారిపై తక్షణం చర్య తీసుకోవాలని వినతిలో పేర్కొన్నట్లు. ప్రైవేట్ ఆస్పత్రుల అండ్ నర్సింగ్ హోమ్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ బి వెంకటరమణ తెలిపారు.

## మానవ సేవయే మాధవ సేవ సేవా సంస్థకు ఆరోగ్య సేవా పురస్కారం

**కళ్యాణదుర్గం టౌన్ మే 23 మనం న్యూస్ :** సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న ఇన్ఫినిటీ సేవా ట్రస్ట్‌కు 2025-26 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక ఆరోగ్య సేవా పురస్కారం లభించింది. ముఖ్యంగా క్షయవ్యాధి బాధితుల ఆరోగ్య పరిరక్షణ, పునరావాసం కోసం సంస్థ అందిస్తున్న సేవలకు ఈ గౌరవం దక్కింది.కేంద్ర మంత్రి చేతుల మీదుగా ట్రస్ట్ ప్రతినిధులు పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల సేవలు సమాజానికి ఎంతో అవసరమని మంత్రి కొనియాడారు. రాష్ట్ర గవర్నర్ కూడా ట్రస్ట్ సేవలను అభినందిస్తూ, వెనుకబడిన వర్గాల కోసం చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి చేతుల మీదుగా ట్రస్ట్ ప్రతినిధులు పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల సేవలు సమాజానికి ఎంతో అవసరమని మంత్రి కొనియాడారు. రాష్ట్ర గవర్నర్ కూడా ట్రస్ట్ సేవలను అభినందిస్తూ, వెనుకబడిన వర్గాల కోసం చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాజకీయ, వైద్య, సామాజిక రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు.



# గోరంట్లలో గంజాయి విక్రేత అరెస్ట్

-1010 గ్రాముల గంజాయి స్వాధీనం

-ఖాజావలి గుట్టురట్టు చేసిన సీఐ బోయ శేఖర్, మహిళా ఎస్సై నిర్మల బృందం

-కదిరి నుంచి వచ్చి గోరంట్లలో అమ్మకాలు.. నిందితుడికి పెనుకొండ కోర్టు రిమాండ్

**గోరంట్ల, మే 23మనం న్యూస్ :** గోరంట్ల, మండల పరిధిలోని చుట్టుపక్కల ప్రాంతాలలో కొంతకాలంగా గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే నమ్మదగిన సమాచారం మేరకు స్థానిక పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. శనివారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో గోరంట్ల సీఐ బోయ శేఖర్, మహిళా ఎస్సై నిర్మల మరియు వారి సిబ్బంది కలిసి గోరంట్ల మండలం, కొండాపురం క్రాస్ వద్ద ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో గంజాయి అమ్మడానికి ప్రయత్నిస్తున్న కదిరి టౌన్‌కు చెందిన షేక్ ఖాజావలి అనే వ్యక్తిని పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, అతను అక్రమంగా గంజాయి విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. అతని వద్ద నుండి 1010 గ్రాముల (సుమారు ఒక కేజీ) గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు షేక్ ఖాజావలిపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. అనంతరం నిందితుడిని రిమాండ్ నిమిత్తం పెనుకొండ కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా సీఐ బోయ శేఖర్ మాట్లాడుతూ.. యువత జీవితాలను నాశనం చేసే గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయదారులపై కఠిన చర్యలు ఉంటాయని, మండలంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అదనపు వైద్యులు నియమించాలి

**కదిరి రూరల్ మే 23 మనం న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ ఏరియా



ఆసుపత్రి నందు అదనపు వైద్యులు కొరతను తగ్గించి రోగులకు మెరుగైన సేవలు అందించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి లియాఖత్ అలీ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప లు శనివారం ప్రభుత్వ ఆసుపత్రి నందు సిపిఐ నాయకులతో కలిసి నిరసన తెలియజేసి వారు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ ప్రభుత్వ వైద్యాధికారి కి వినతిపత్రాన్ని అంద చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల కొరత తీవ్రంగా ఉందని, వెంటనే అదనపు వైద్యులను నియమించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వారు తెలిపారు. కదిరి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వందలాది మంది నిరుపేద కూలీలు, రైతులు, మధ్యతరగతి ప్రజలు చికిత్స కోసం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారని తెలిపారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి కదరప్ప డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి అంజన్న బాబు సిపిఐ పట్టణ కార్యదర్శి లియాకత్‌అలీ లు మాట్లాడుతూ ఆసుపత్రిలో సరిపడా స్పెషలిస్ట్ డాక్టర్లు లేకపోవడం, అత్యవసర వైద్య సేవలు అందకపోవడం వల్ల రోగులను అనంతపురం, కర్నూలు, బెంగళూరు వంటి ప్రాంతాలకు రిఫర్ చేస్తున్నారని వారు విమర్శించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులు దూర ప్రాంతాలకు వెళ్లేలోపే ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆదినారాయణ ముబారక్ భాస్కర్ బాబావలి చంద్ర రమణ వెంకటరమణ జయరాం రెడ్డి. శివయ్య ముకుంద ు పాల్గొన్నారు.



# విద్యార్థులకు అన్నదానం

**హిందూపురం( మనం న్యూస్) మే 23:** హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్ లోగల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో కొనసాగుతున్న 28 వ సం. ఉచిత వేసవిబడి విద్యార్థులకు శనివారం దాతలు అన్నదానం చేయడం జరిగిందని నిర్వాహకులు కె.సాయికళ-కె.మాళప్ప దంపతులు పేర్కొన్నారు. రాజ్యలక్ష్మి ఫ్లవర్ డెకరేషన్ నాగరత్న మోహన్ కుమార్ దంపతుల సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత వేసవిబడి విద్యార్థులకు స్థానిక విడి రోడ్డులో ఉన్న శ్రీ రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ యాజమాన్యం ప్రతిమ - ప్రశాంత్ దంపతులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కె మాళప్ప, కె.సాయికళ, మమత, కుమారి,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రైవేటీకరణను విరమించుకోవాలి

- ఏఐటీయూసీ నాయకులు



**కదిరి రూరల్ మే 23 మనం న్యూస్:** ఆర్టీసీని ప్రైవేటీకరణను విరమించుకోవాలని కోరుతూ శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కదిరి ఆర్టీసీ డిపో వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మధు నాయక్ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ బస్సుల నిర్వహణ పేరుతో ఆర్టీసీని దశలవారీగా ప్రైవేటీకరణ చేయడానికి ప్రభుత్వం కుట్రలు పన్నుతుండడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో విలువైన ఆర్టీసీ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులను కట్టబెట్టేందుకు చేస్తున్న కుట్రలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే విద్యుత్ బస్సుల ఆపరేటర్ల కోసం విద్యాధరపురం, గుంటూరు-2 నెల్లూరు -2 డిపోలను ఖాళీ చేయించారు. ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వ ఆధీనంలో నడపాలని అదేవిధంగా స్త్రీ శక్తి పథకం కోసం 3000 అదనపు నూతన బస్సులను కొనుగోలు చేయాలనీ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అప్కాస్ ద్వారా జీతాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు . ఆర్టీసీలో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఐ కదిరి డివిజన్ కార్యదర్శి నల్లజోడు పవన్, సహాయ కార్యదర్శి హాసన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి రమణ,ఆటో యూనియన్ నాయకులు వెంకటేష్, రమేష్, రాంప్రసాద్, రమేష్ నాయక్, రమణ, కృష్ణా, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి మే 23 మనం న్యూస్:** పట్టణంలోని సైదాపురం లో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంను శనివారం ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సందీప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో పరిశుభ్ర తే లక్ష్యంగా పనిచేస్తున్నామని, అందులో భాగంగా పట్టణంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కదిరి పట్టణం నందు నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొని జెండా ఊపి ప్రారంభించి మున్సిపల్ అధికారులతో ,స్యానిటేజేషన్ వారితో కలసి చీపురు పట్టి రోడ్డు పూడ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తో పాటు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను. మాజీ మున్సిపల్ చైర్మన్ కే ఎస్ దిల్షా దున్నిసా బహుద్దిన్. మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ సందీప్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది టీడీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ-కేవైసీ తప్పనిసరిగా పూర్తి చేసుకోండి

### - ఎమ్మార్వో రవి నాయక్ సూచన



**నల్లచెరువు, మే 23 మనం న్యూస్ :** మండలంలోని అన్ని రేషన్ కార్డుదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ (ఎలక్ట్రానిక్ నో యువర్ కస్టమర్) ప్రక్రియను పూర్తి చేసుకోవాలని మండల తహసీల్దార్ (ఎమ్మార్వో) రవి నాయక్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న మొత్తం 27 రేషన్ దుకాణాలకు సంబంధించిన లబ్ధిదారుల్లో ఇంకా సుమారు 956 మంది ఈ-కేవైసీ పూర్తి చేయలేదన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేషన్ కార్డులో పేర్లు కొనసాగించాలంటే ప్రతి కుటుంబ సభ్యుడు ఈ-కేవైసీ చేయించుకోవడం తప్పనిసరి అని తెలిపారు.ఈ ప్రక్రియ పూర్తి చేయని వారి వివరాలు పరిశీలనలోకి వెళ్లే అవకాశం ఉండటంతో పాటు, అర్హత లేని పేర్లను తొలగించే చర్యలు చేపట్టే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.అందువల్ల ఇంకా ఈ-కేవైసీ చేయించుకోని కార్డుదారులు ఆలస్యం చేయకుండా తమకు సంబంధించిన రేషన్ దుకాణ డీలర్‌ను సంప్రదించి లేదా సమీప గ్రామ/వార్డు సచివాలయానికి వెళ్లి బయోమెట్రిక్ ద్వారా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, దూర ప్రాంతాల్లో పని చేసే కుటుంబ సభ్యులు కూడా తమ వివరాలను త్వరితగతిన నమోదు చేసుకోవాలని తెలిపారు.ప్రతి రేషన్ కార్డుదారుడు ఈ ప్రక్రియను పూర్తి చేయడం ద్వారా భవిష్యత్తులో రేషన్ పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని అన్ని రేషన్ డీలర్లు, సచివాలయ సిబ్బంది ఈ-కేవైసీ ప్రక్రియ వేగవంతం చేసి పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులతో సమన్వయం చేసుకోవాలని ఎమ్మార్వో రవి నాయక్ ఆదేశించారు.

## రేపటి లోపల రేషన్ కార్డు లబ్దిదారులు ఈకెవైసీ పూర్తి చేయండి.



**హిందూపురం ( మనం న్యూస్ ) మే 23.** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం మండలశీ సంబంధించి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు హిందూపురం అర్బన్ నందు 64 చౌక దాన్య దుకాణాలు, మరియు రూరల్ నందు 32 చౌక దాన్య దుకాణాలు ఉన్నాయని డిప్యూటీ తహసిల్దార్ (సివిల్ సప్లయ్) ఆరతి పేర్కొన్నారు.హిందూపురం అర్బన్ కు సంబందించిన రైస్ కార్డు దారులలో 6233 మంది, రూరల్ కు సంబంధించి 2406 మంది ఇంకా ఈకెవైసీ చేసుకోలేదన్నారు.దీనికి సంబంధించి ఈ నెల 25 లోపల మీ దగ్గర లోని ఎఫ్ పి షాప్ డీలర్లతో ఈకెవైసీ చేయించాలని తెలిపారు. అలా చేయించకపోతే రైస్ కార్డుల నుండి తమ పేర్లు తొలగించడం జరుగుతుందని శనివారం డిప్యూటీ తహసిల్దార్ ఒక ప్రకటన విడుదల చేశారు.

## ప్రమాదంలో గాయపడిన వైసీపీ నాయకుడికి పరామర్శ

**నల్లచెరువు మే 23 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా నల్లచెరువు మండలం ఓరువాయి గ్రామపంచాయతీ పరిధిలోని పల్లెవాండ్లపల్లికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పల్లె వెంకటరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం స్వగ్రామంలోని తన



నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న నల్లచెరువు మండల వైసీపీ కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ మనో ధైర్యం చెప్పారు.పల్లె వెంకటరెడ్డిని పరామర్శించిన వారిలో వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి నరసింహారెడ్డి, శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఆనందరెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు బండ్రేవు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు ను విజయవంతం చేయండి: ఎమ్మెల్యే కందికుంట




**కదిరి రూరల్ మే 23 మనం న్యూస్:** ఈనెల 27 28వ తేదీ జరిగే మహానాడు ను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ శనివారం మదనపల్లి రోడ్డు నందు పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కదిరి పట్టణం మదనపల్లి రోడ్డు లో గల పీవీఆర్ ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడును పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలనీ ,పొదుపు చర్యల్లో భాగంగా తొలిసారిగా వర్చువల్ విధానంలో మహానాడు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పార్టీలో పొదుపు చర్యలను అమలు చేయాలనే ఉద్దేశంతో. టీడీపీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో మహానాడు నిర్వహించాలన్న నిర్ణయం తీసుకున్నారన్నారు.. ఈ పసుపు పండుగను సరికొత్త సాంకేతికతతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 27, 28 తేదీలలో రెండు రోజుల పాటు ఈ డిజిటల్ మహానాడు వేడుకలు జరుగుతున్నాయని, పార్టీ కేంద్ర కార్యాలయం 'ఎన్టీఆర్ భవన్' లో కార్యక్రమం ఉంటుంది. ఎన్టీఆర్ భవన్ నుంచే ప్రత్యేక స్టేజీని ఏర్పాటు చేసి మహానాడు ఆన్‌లైన్ కార్యక్రమాలను పార్టీ తీర్మానాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో క్లస్టర్ల వారీగా ప్రత్యక్ష ప్రసారం చేస్తారన్నారు .ఈ వేడుకల్లో కేడర్, క్షేత్రస్థాయి నాయకులు పాల్గొనే విధంగా అధిష్టానం ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు .ప్రతి క్లస్టర్ పరిధిలో ఉన్నవారంతా ఈ వేడుకల్లో పాల్గొనేలా నాయకులు చొరవ తీసుకోవాలి. దీనిపై ముందే అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు ఈ డిజిటల్ మహానాడులో భాగస్వాములై విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తో పాటు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బంగారు కృష్ణమూర్తి. టిడిపి నాయకులు కేఎస్ బహుద్దీన్. పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ మండల కన్వీనర్లు హరి శంకర రాజశేఖర్ ప్రసాద్ శ్రీరాముడు నాయుడు పెద్ద శేఖర్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## వాటర్ ప్రాజెక్ట్ సభ్యులకు రెండు రోజులు కొనసాగిన శిక్షణ

### -ఆర్గానిక్ ఆహారపు అలవాట్ల పైన అవగాహన



**కుందుర్పి మే 23, మనం న్యూస్ :** మండల పరిధిలోని మాయదార్లపల్లి గ్రామ వాటర్షెడ్ ప్రాజెక్టులో భాగంగా శనివారం కర్నటక రాష్ట్రంలో శిక్షణ నిర్వహించారు. ఈనెల 22 నుండి 23 వరకు ఆర్గానిక్ వినియోగం పైన కర్నాటక లోని మాండ్యా, టిప్పుటూరు పట్టణంలో ఆర్గానిక్ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించినారు. బిఎఐయప్, యన్,జి,వో, మాయదార్లపల్లి వాటర్ సెట్ కమిటీ మెంబర్లు, రైతులు, ఎ,ఎప్,ఏకాలజీ సిబ్బంది రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, వాటర్ మేనేజ్మెంట్ ఏ విధంగా ఉండాలి, పశు సంపద గురించి పెంచాలి అనే అంశంపై నిశితంగా వివరించి అవగాహన కల్పించినారు.. మిల్లెట్ పంటలు ఏవేవి అనే అంశాలపైన ఈ శిక్షణ కార్యక్రమంలో వాటరు షెడ్ సభ్యులుకు తెలియజేసి జన జాగృతి చేశారు. ఈ కార్యక్రమంలో వాటరు సభ్యులు పాల్గొన్నారు.

## గస్తీ పకడ్బందీగా నిర్వహించాలి

### ఆకస్మిక తనిఖీలో ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలు



**నల్లచెరువు, మే 23 మనం న్యూస్ :** మండలంలో రాత్రి వేళల్లో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు గస్తీని పకడ్బందీగా నిర్వహించాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సూచించారు. శనివారం తెల్లవారుజామున మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించిన ఎస్పీ, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలపై ఆరా తీశారు. కేసుల విచారణను వేగవంతం చేసి, పెండింగ్ లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. అనంతరం జాతీయ రహదారిపై రాత్రిపూట నిర్వహిస్తున్న పోలీసు గస్తీని పరిశీలించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం లేకుండా విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శివ నారాయణ స్వామి, ఎస్ఐ మగ్బూల్ భాషతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## మున్సిపాలిటీకి రెండు నూతన ఈ- ఆటోల వితరణ



**హిందూపురం (మనం న్యూస్) మే 23:** స్థానిక మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛమైన పట్టణ నిర్మాణానికి తోడ్పాటుగా హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ చొరవతో బీఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చెత్త సేకరణ కోసం 22 లక్షల విలువగల రెండు నూతన ఈ- ఆటోలను శనివారం మున్సిపాలిటీకి అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వి. మల్లికార్జున మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతకు ఈ-ఆటోలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రజలు కూడా స్వచ్ఛత పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించేందుకు బీఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను అభినందించారు. హిందూపురం మున్సిపాలిటీలో శనివారం పారిశుద్ధ్య కార్మికులు , నాన్-పిహెచ్ వర్కర్లు మరియు అటెండర్లకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న యూనిఫార్మ్ ను పంపిణీ చేశారు. 2022-2023, 2023-2024 మరియు 2024-2025 సంవత్సరాలకు సంబంధించిన యూనిఫార్మ్లు కార్మికులకు అందజేయబడినాయి. మున్సిపల్ అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, కార్మికుల సేవలను అభినందించారు. ఈ సందర్భంగా కార్మికులు తమకు చాలా కాలంగా పెండింగ్లో ఉన్న యూనిఫార్మ్లు అందజేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించేందుకు కార్మికులు కృషి చేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమం నందు మున్సిపల్ కమిషనర్ వి. మల్లికార్జున, శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డా. సురేంద్ర , వీరయ్య, శ్రీ బాలాజీ , మాజీ మున్సిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్ , నాగరాజు , మాజీ కౌన్సిలర్ రాఘవేంద్ర,, ఇర్షాద్, దుర్గా నవీన్, అంజి పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థినికి ప్రతిభా పురస్కారం

**కళ్యాణదుర్గం టౌన్ మే 23 మనం న్యూస్ :** అందుకున్న కానిస్టేబుల్ రాము కుమార్తె కుమారి బిక్కీ భవ్య శరణ్యకు హృదయపూర్వక శుభాభినందనలు కష్టపడి చదివి ప్రతిభ చాటిన భవ్య శరణ్య మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, భవిష్యత్తులో మరింత విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము. తల్లిదండ్రులకు, గురువులకు కూడా అభినందనలు.





## అకాల గాలి వానకు దెబ్బతిన్న

# అరటి తోటను పరిశీలించిన ధర్మతేజ

**కళ్యాణదుర్గం కంబదూర్ మే 23 మనం న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని కంబదూరు మండలం అండేపల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసులుకు చెందిన అరటి తోట మొన్న కురిసిన అకాల వర్షం గాలి కారణంగా 5ఎకరాల్లో ఉన్న యాలక్కి అరటి తోట మొత్తం విరిగి కిందపడిపోయి తీవ్ర నష్టాన్ని మిగిల్చిందిఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో శనివారంస్థానిక టీడీపీ మండల నాయకులతో కలసి టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ పరిశీలించి అక్కడే ఉద్యానశాఖ అధికారులతో మాట్లాడి నష్టపోయిన రైతుకు ప్రభుత్వం నుంచి ఆదుకునేలా జరిగిన నష్టాన్ని అంచనా వేసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందేలా చూడాలని తెలిపారు.

**గాలి వానకు దెబ్బతిన్న బొప్పాయి తోటను పరిశీలించిన ధర్మతేజ**



నియోజకవర్గ పరిధిలోని కంబదూరు మండలం ములకనూరు గ్రామానికి చెందిన రైతు మానుకొండ్ల వెంకటేషులు కు చెందిన అరటి తోట మొన్న కురిసిన అకాల వర్షం, గాలి కారణంగా 6ఎకరాల్లో ఉన్న బొప్పాయి తోట మొత్తం విరిగి కిందపడిపోయి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది..ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో నేడు స్థానిక టీడీపీ మండల నాయకులతో కలసి టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ పరిశీలించి అక్కడే ఉద్యానశాఖ అధికారులతో మాట్లాడి నష్టపోయిన రైతుకు ప్రభుత్వం నుంచి ఆదుకునేలా జరిగిన నష్టాన్ని అంచనా వేసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందేలా చూడాలని తెలిపారు.

## సీజనల్ వ్యాధులు పై అవగాహన

**గాండ్లపెంట మే 23 మనం న్యూస్** కురుమామిడి గ్రామపంచాయతీ లోనీ శనివారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిదిలోని చిన్నక్కగారి పల్లి నందు సామాజిక ఆరోగ్య అధికారి నగేష్ సీజనల్ వ్యాధులు పై అవగాహన కల్పించుచు వర్షములు మొదలయినందున నీరు కలుషితము కాకుండా చూచు కొనవలెనని, కాచి చల్లార్చిన నీరు తాగవలేనని, వేడి ఆహారము భుజించవలెనని, నిల్వ ఉంచిన ఆహారం తినరాదని, డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండ ఉండాలని అవగాహన కల్పించి, దోమ పుట్ట కూడదు, కుట్ట కూడదు, చిన్నదోమ పెను ప్రమాదం, దోమతెరలు వాడండి, దోమకాటు పెను ప్రమాదం,నీటి నిల్వలు దోమలకు ఆవాసాలు, వేపాకు పొగ దోమలుకు సెగ అనీ తెలిపియజేసి, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి జ్వరముల బారిన పడకూడదని తెలియ పరచి, హెచ్ పి వి వ్యాక్సిన్,వివాహ వయస్సు పైన అవగాహన కల్పించి, పోషక ఆహారం తీసుకొని ఆరోగ్య వంతమైన జీవనం గడపాలని కోరడమైనది. ఈ కార్యక్రమములో సూపర్ వైజర్ ఉపేంద్ర రెడ్డి, యం. ఎల్. హెచ్. పి రాజేశ్వరి, ఆరోగ్య కార్యకర్తలు సీతమ్మ, ఎం.శ్రీనివాసరెడ్డి కె. శ్రీనివాసరెడ్డి ఆశా ప్రమీల,సరస్వతి గంగోజమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీసత్యసాయి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులుగా జి. సురేష్ కుమార్

**– రేషన్, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన సమస్యలపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చు**

**–ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతమే లక్ష్యం...సురేష్ కుమార్**



**పుట్టపర్తి మే 23 మనం న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'జాతీయ ఆహార భద్రత చట్టం–2013' అనుబంధంగా ఏర్పాటైన శ్రీసత్యసాయి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులుగా జి. సురేష్ కుమార్ నియమితులయ్యారు. శనివారం పుట్టపర్తిలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ సజావుగా సాగేందుకు ప్రతి జిల్లాలోనూ ప్రజాప్రతినిధులతో పాటు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి ఉంటారని తెలిపారు. వీరితో పాటు వినియోగదారుల సంఘాల నుండి ముగ్గురు సభ్యులను కమిటీలోకి తీసుకున్నట్లు సురేష్ కుమార్ వివరించారు. ఇందులో భాగంగా పుట్టపర్తికి చెందిన రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ జి. సురేష్ కుమార్, ధర్మవరం వినియోగదారుల సంఘం జాయింట్ సెక్రటరీ పళ్లెం జనార్ధన, మరియు మణిమాలలను ఈ కమిటీలోకి ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు ట. జిల్లావ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, వాటిని తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, తద్వారా వినియోగదారులకు నష్టం జరగకుండా చూస్తామని సురేష్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యంగా రేషన్ డిపోలలో బియ్యం, ఇతర సరుకులు సకాలంలో అందకపోవడం.సరుకుల పంపిణీలో తక్కువ తూకం వేయడం, అవినీతి లేదా నిర్లక్ష్యం ప్రదర్శించడం. అంగన్‌వాడీ కేంద్రాలలో ఆహార పంపిణీ లోపాలు. పాఠశాలల మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపించడం లేదా సరఫరా సమస్యలు ఉండడం. ఇలాంటి సమస్యలు ఏవైనా ఉంటే ప్రజలు నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని, జిల్లా యంత్రాంగం ద్వారా వాటిని తూచా తప్పకుండా పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. వినియోగదారుల సంఘాల సభ్యులను జిల్లా విజిలెన్స్ కమిటీకి ఎంపిక చేసినందుకు గాను జిల్లా వినియోగదారుల సంఘం తరపున జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి కి సురేష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వినూత్న ఆలోచన

**కదిరిలో వాయిస్ ఆఫ్ సిటిజన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట**

**మీ సమస్య... మా బాధ్యత మీ సమస్యకు పరిష్కారం మా కర్తవ్యం నినాదంతో రాష్టంలోనే కదిరిలో ఏఐ టెక్నాలజీ ప్రారంభం**

**కదిరి, మే23మనంన్యూస్:** మొట్టమొదటిసారిగా కదిరిలో ఏఐ టెక్నాలజీని ఉపయోగించి ప్రజా సమస్యల కోసం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చొరవతో శనివారం పట్టణంలోని పివీఆర్ ర్ కల్యాణ మండపంలో నియోజకవర్గ విస్తృతస్థాయి స్థాయి సమావేశంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమావేశంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ:–పరిపాలనలో పారదర్శకత తీసుకురావాలనే ఉద్దేశంతోనే వాయిస్ ఆఫ్ సిటిజన్స్ కార్యక్రమాన్ని రూపొందించాము అని ఒక పౌరుడు తమ సమస్యలు నేరుగా తమ దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రవేశపెట్టిన కార్యక్రమమే వాయిస్ ఆఫ్ సిటిజన్ సామాన్యుడు ప్రభుత్వ కార్యాలయానికి పోవాలన్నా.... తమ వద్దకు రావాలన్న ఇబ్బందులు పడతారన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని అమలు చేసాం ఎమ్మెల్యే మా సమస్యకు దారి చూపిస్తారని నమ్మకం కల్పించడమే తమ లక్ష్యం పేదవాడి మనుగుడా సులభంతరం చేయడానికి ఈ కార్యక్రమం మొదలుపెట్టారు. ఆచరణలో కష్టాలు రావచ్చు... ఇబ్బందులు రావచ్చు... అయినా కూడా సంకల్పంతో ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్తాం. శ్రీ సత్య సాయి జిల్లా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మీ సమస్య మా బాధ్యత మీ సమస్యకు పరిష్కారం మా కర్తవ్యం నినాదంతో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కదిరిలో వాయిస్ ఆఫ్ సిటిజన్స్ కార్యక్రమాన్ని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. నియోజవర్గంలో ప్రజలు తమ సమస్యలను తెలపడానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఈ సందర్భంగా







సమావేశంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ:– పరిపాలనలో పారదర్శకత తీసుకురావాలనే ఉద్దేశంతో వాయిస్ ఆఫ్ సిటిజన్స్ కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. ఒక పౌరుడు తమ సమస్యను నేరుగా తమ దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రవేశపెట్టిన కార్యక్రమమే వాయిస్ ఆఫ్ సిటిజెన్స్ అని తెలిపారు సామాన్యుడు ప్రభుత్వ కార్యాలయానికి పోవాలన్న తమ వద్దకు రావాలన్న ఇబ్బందులు పడతారనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మా సమస్యకు దారి చూపిస్తాడన్న నమ్మకం కల్పించడమే తమ లక్ష్యమని పేదవాడు మనుగడ సులభతరం చేయడానికి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టామన్నారు. ఈ కార్యక్రమం ఆచరణలో కష్టాలు రావచ్చు... ఇబ్బందులు రావచ్చు అయినా కూడా సంకల్పంతో ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళతామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టీడీపీ శ్రేణులు, పట్టణ మాజీ కౌన్సిలర్లు, మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఈకేవైసీ 25 తేదీ లోగా చేయించుకోండి..

**– తాసిల్దార్ బాబురావు**

**గాండ్లపెంట మే 23 మనం న్యూస్:** గాండ్లపెంట మండలం లో ఉన్న 24 చౌక ధాన్యపు దుకాణాలు యందు ఇంకా 878 మంది రేషన్ కార్డుదా రులు ఈకేవైసీ చేయించుకోలేదు, వారు సంభందించిన డీలర్ దగ్గర కానీ గ్రామ సచివాలయం దగ్గర కానీ ఈకేవైసీ చేయించు కోవాలి. లేని యడల వారి పేర్లు రేషన్ కార్డు నుండి తొలగించడం జరుగుతుంది. కావున 25/05/2026 తేది లోగా అందరు ఈకేవైసీ చేయించుకోవాలి అని తహసీల్దార్ బాబురావు తెలియజేశారు.

